ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1343

ప్రాసెస్ బ్లాకులు
అటోమ్, లైన్ బ్లాకులు
నాణ్యంతో మనియ్యగలము
ఆంధ్రజ్యోతి పో. బా. నెం. 134, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

విజయనగరము నుండి బయలుదేరును
1. తిరుపతి యాత్ర 8 రోజులు టిక్కెటు రూ. 51-50
ప్రతి నెల 1వ తేదీన, 15వ తేదీన ప్రయాణం.
2. రామేశ్వరయాత్ర తే. 14.2.65 న 25 రోజులు రూ. 139-50
3. కాశీ, నర్మదానది పుష్కరయాత్ర తే. 22.3.65 న 20 రోజులు రూ. 175-00
కరపత్రములకు వ్రాయండు.
శ్రీకన్యకా పరమేశ్వరీ యాత్రా సంస్థ
మెయిన్‌రోడ్.. విజయనగరం... విశాఖ జిల్లా.

120670

సంపుటి 5 :: సంచిక 174 | విజయవాడ, డిసెంబర్ 26, 1964 శనివారం | 6 పేజీలు :: 8 పైసలు

ధనుష్కోటి - పంబన్ మధ్య ప్రయాణీకుల రైలు గల్లంతు

23 వ తేదీన సాగర తరంగాలపాలైనట్టు రైల్వే అధికారుల ప్రకటన

శ్రీ కామరాజ్, శ్రీ భక్తవత్సలం ప్రయాణం చేస్తున్న విమానానికి ప్రమాదం తప్పిన వైనం

తుపాను బాధితుల దుస్థితి పట్ల రాష్ట్రపతి, మద్రాసు గవర్నర్ల విచారం

మద్రాసు, డిసెంబర్ 25—

పంబన్-ధనుష్కోటి మధ్య నడుస్తున్న ప్రయాణీకుల రైలు మొన్న ఉవ్వెత్తుగా లేచి విరుచుకుపడిన సముద్ర కెరటం పాలయి, కొట్టుకుపోయినట్టు దక్షిణ రైల్వే అధికారులు నేడు ప్రకటించారు.

కొట్టుకుపోయిన రైలులో ఎందరు ప్రయాణీకులు వున్నది మున్నగు వివరాలు అధికారులకు అందలేదు.

రామేశ్వరం, ధనుష్కోటిపౌరుల దురవస్థలపట్ల రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తన విచారం వ్యక్తంచేస్తూ నేటి ఉదయం మద్రాసు గవర్నర్‌కు సందేశం పంపారు.

సందేశంలో ఈ విధంగా పేర్కొన్నారు: "సముద్ర కెరటాలు ఉవ్వెత్తుగా లేచినందున రామేశ్వరంలో జరిగిన అస్తి, ప్రాణ నష్టానికి ఎంతో విచారిస్తున్నాను. తుపాను బాధితులకు నా సానుభూతిని తెలియజేయండి."

రామేశ్వరం, మండపం కలుపు ప్రఖ్యాత రైల్వే వంతెన పూర్తిగా కొట్టుకుపోయిందని మద్రాసు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ వి. రామయ్య రామేశ్వరం దీవిని నాలుగు గంటలసేపు విమానంలో పరిశీలించి వచ్చిన పిమ్మట తెలిపారు.

వంతెన స్థంభాలుమాత్రం వున్నవని, రైలు మార్గం కన్పించడంలేదని ఆయన అన్నారు. ఉపసిల్లికి అవల రైలుమార్గం దెబ్బతిన్నదని కూడా ఆయన అన్నారు. జల దిగ్బంధంలో చిక్కుకుపోయిన వారికి మూడు వేల ఆహార పొట్లాలు విమానాల ద్వారా నష్టాయి చేశారు. నేటి సాయంత్రం అయిదు వేల పొట్లాలు విమానంద్వారా నష్టాయి చేస్తారు.

తిరుచి నుంచి రేపు మదురైకి రెండు హెలికాప్టర్లు రాగలవని శ్రీ రామయ్య తెలిపారు.

వైగై నదికి ఉధృతంగా వరద వచ్చింది. వరద నీరు రామనాథపురం వరకు వచ్చింది.

రామేశ్వరంలోని ప్రఖ్యాత రామనాథస్వామి ఆలయం భద్రంగా వున్నదని శ్రీ రామయ్య తెలిపారు.

ధనుష్కోటి పౌరులకు మద్రాసు పోలీసులు అరువేల ఆహార పొట్లాలు బహుమతిగా యిచ్చారు. వాటిని విమానంద్వారా నష్టాయి చేస్తారు. ఆహార పొట్లాలను భారత వైమానిక దళం అధికారులకు అప్పగించారు.

మద్రాసుకు వెళ్ళవలసిన త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్‌ను మనమదురై మీదుగా మళ్ళించారు. మద్రాసు కెళ్ళే ఇతర రైళ్ళనుకూడా అదే మార్గంపై మళ్ళించారు.

సింహళంలో తుఫాను దెబ్బ

మొన్న మంగళవారంనాడు సింహళం ఉత్తర, తూర్పు కోస్తా ప్రాంతంతో తుఫాను వల్ల 5 వేల నష్టం వాటిల్లినట్టు అంచనా. ట్రింకోమలైలో ముగ్గురు మరణించినట్టు, వేలాది ప్రజలు నిరాశ్రయులయినట్టు అనధికార వార్తలద్వారా తెలియవచ్చింది. నిన్నటికి వాతావరణం సాధారణ స్థాయికి చేరుకుందని ప్రకటించారు. నిన్న ఉదయం సింహళ వైమానికదళం విమానాల ద్వారా తుఫాన్ దెబ్బతో గురియైన ప్రాంతాలలో ఆహార పొట్లాలను నష్టాయి చేశారు.

ధనుష్కోటి, పంబన్ తీర ప్రాంతానికి దాదాపు రెండు వందల శవాలు కొట్టుకువచ్చినట్టు విమానాల ద్వారాను, నౌకలద్వారాను జరిపిన పరిశీలనలో వెల్లడయింది.

సింహళంలోని తూర్పుకు చెందిన జేఫ్న వారి వృతదేహాలు అధికంగా వున్నట్టు చెబుతున్నారు.

ట్రింకోమలై అనురాధపురలో పందిమంది చికిత్స పొందుతున్నారు.

ట్రింకోమలై, మన్నార్ తుఫాను దెబ్బతిన్న ఇతర ప్రాంతాలతో సంబంధాలు పునరుద్ధరణ కాలేదు.

సింహళంలో తుఫానువల్ల 250 మంది మరణించి వుంటారని అంచనా. రెండు కోట్ల రూపాయల నష్టం సంభవించింది.

ధనుష్కోటి వద్ద సముద్ర కెరటం తాకి

(మిగతా 3 వ పేజీలో)

రామేశ్వరం వద్ద తుఫాను బాధితులకు సహాయం

శ్రీ కామరాజ్ వివరణ

మదురై, డిసెంబర్ 25— రామేశ్వరం, మండపం మధ్య గల రైల్వేలైను బాగా దెబ్బతినలేదని పంబన్ నుంచి ఆహార పదార్థాలు, ఇతర వస్తువులను పంపడానికి అనుకూలంగానే వున్నదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేడిక్కడ చెప్పారు.

రామేశ్వరం, ధనుష్కోటిలమధ్యగల రహదారిపై ప్రజలు ప్రయాణం చేయడాన్ని కూడ చూచానన్నారు.

తుపానులో మరణించిన వారి సంఖ్య నిన్న ప్రకటించినంత హెచ్చు సంఖ్యలో వుండకపోవచ్చునని చెప్పారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఈ నెల 28, 29, తేదీలలో మదురై, ధనుష్కోటిలను తిరిగి సందర్శిస్తారు.

శ్రీ కామరాజ్, శ్రీ భక్తవత్సలం, శ్రీ ఎఫ్. వి. అరుల్‌లు నేటి సాయంత్రం ఇక్కడని మానంలో బయలుదేరి మద్రాసు వెళ్ళారు.

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం వృతికల వారితో మాట్లాడుతూ, ఆహారపదార్థాలు, మంచినీరు సంపరా చేయడం తక్షణ కర్తవ్యమని ఇందువిమిత్తు తగిన చర్యలు తైకొనబడినవని చెప్పారు. తాము ప్రయాణం చేసిన విమానంలో నుంచి ఆహార పదార్థాలు గల అయిదువేల పొట్లాలను క్రిందకు వేసినట్టు తెలిపారు.

సాధ్యమైనన్ని ఎక్కువ పడవలను మండపంకు పంపే ఏర్పాట్లు చేశామన్నారు.

శ్రీ కామరాజ్, శ్రీ భక్తవత్సలం ఇక్కడి రైల్వే అనుపత్రిని, ఎర్నిక్కిన్ అనువత్రిని సందర్శించి వల్లపట్టివద్ద గత 23వ తేదీన జరిగిన రైలు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు.

తుపానులో చిక్కుకున్న 20మంది స్త్రీలు, పిల్లలను సురక్షిత ప్రాంతానికి చేర్చినట్టు ఇప్పటివరకు 40 మంది రక్షించబడ్డారని ప్రస్తుతం ధనుష్కోటి వద్దగల నౌకాదళానికి చెందిన నౌక అధికారులు ప్రకటించారు.

ఇంకా నూరుమందినైనా రక్షించగలమని నైవ్రకటనలో పేర్కొన్నారు.

ధనుష్కోటి వెళ్ళవలసి-దిగా ఉత్తర్వు చేయబడిన మరొక నౌక నేటి సాయంత్రానికి ఇక్కడకు చేరగలదని భావిస్తున్నారు.

మద్రాసు గవర్నర్‌చే అయిదు వేల విరాళం

మద్రాస్, డిసెంబర్ 25— రామనాథపురం జిల్లాలోని వరదబాధితుల సహాయార్థం మద్రాసు తాత్కాలిక గవర్నర్ అయిదు వేల రూపాయల విరాళం పంపినట్టు ఇక్కడి రాజభవన్ నుంచి ప్రకటన వెలువడింది.

మద్రాసులో కామరాజ్ ప్రకటన

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటి సాయంత్రం ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, నాలుగైదు రైలుపెట్టెలు పట్టాలమీదనుంచి ప్రక్కకు పూర్తిగా పడిపోయి వుండడం తాను చూచానని, దీనికి బట్టి తుపానుగాలి వేగం, సముద్రకెరటాల తీవ్రత గుర్తించవచ్చునని ఈవెపైపు మొన్నటి తుపాను సంఘటనలో కొట్టుకొనిపోయిన రైలుకు చెందినవని చెప్పారు.

రామేశ్వరం దీవిలోని నష్టమభాగంకంటే తూర్పుభాగమే బాగా దెబ్బతిన్నట్టు కనిపించిందని ఇక ధనుష్కోటిలోనైతే ఒక్క ఇల్లుగాని, ఇతర అస్తులుగాని ప్రవాహంలో కొట్టుకుపోకుండా నిలిచిలేవని, రైల్వే స్టేషన్ నామరూపాలు లేకుండా కొట్టుకుపోయినదని ఆయన తెలిపారు.

నిరాశ్రయులైన వారికి మంచినీరు లభ్యం కావడం ముఖ్యసమస్య అని, ప్లాస్టిక్‌కాన్స్‌లో మంచినీరును విమానంనుంచి క్రిందకి జారవిడిచే ఏర్పాట్లు చేయబడినవని చెప్పారు.

జీవులు అ ప్రదేశానికి చేరినట్టయితే మంచినీటి సరఫరా సమస్య తీరిపోగలదని పేర్కొన్నారు.

పంబన్ - రామేశ్వరంల మధ్య రైలు ప్రయాణం చేస్తున్నట్టు తాను చూచానన్నారు.

హిందీకి సముచితస్థానం

ఇక్కడ నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న కాలేజిగారి ప్రచారిణీ సభాభవనానికి ప్రధానిశాస్త్రి శంకుస్థాపన చేస్తూ దేశంలో హిందీకి సముచితస్థానం లభించగలరోజు త్వరలోనే రానున్నదన్నారు.

మన రాజ్యాంగంలో హిందికి జాతీయ భాష హోదా ఈయబడినదని, 1965 వ సంవత్సరం జనవరి తర్వాత హిందీ మాతృభాషగాగల రాష్ట్రాలతో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఆ భాష నినియోగించబడగలదని అన్నారు.

హిందీని ఎవరిపైనా బలవంతంగా రుద్దే ప్రశ్న లేదని ఆయన చెబుతూ హిందీ మాతృభాషకాని ప్రాంతాలలో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో ప్రజలు ఉత్సాహంతో హిందీని నేర్చుకొంటున్నారన్నారు.

హిందీ ప్రజాబాహుళ్యంభాష అని, దానిని జాతీయభాషగా దేశం అమోదించక తప్పదని ప్రధాని వివరించారు.

గౌహతిలో ఈ నెల 26 వ తేదీన ఏర్పాటు కానున్న అఖిలభారత వాగ్దాన్పత్రికల సంపాదకుల మహాసభకు కేంద్ర రేడియో, సమాచార శాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవంచేస్తారు.

"గ్రామీణ ప్రజలను విద్యావంతులుగా తయారు చేయాలి"

—సంఘ సేవకులకు ప్రధాని విజ్ఞప్తి

వారణాసి, డిసెంబర్ 25—

సంఘ సేవకులు గ్రామప్రాంతాలలో బాలబాలికలను, మహిళలను విజ్ఞానవంతులుగా చేయడానికి కృషి జరపాలని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు ఉద్బోధించారు.

కాశీ విద్యాపీఠంలో భారతీయ సాంఘిక సేవా సంస్థ 13 వ వార్షిక మహాసభకు శ్రీ శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తూ ప్రజలకు నిత్యావసర వస్తువులు సక్రమ పద్ధతులలో లభించే విధంగా చూడడానికి ప్రభుత్వ సహకార సంఘాల అభివృద్ధినట్లు ఈ సంస్థ సత్యులు తమ దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.

స్వచ్ఛంద సంస్థలు సాంఘికసేవా కార్యక్రమాలను ఇప్పటికంటే ఉన్నతస్థాయిలో నిర్వర్తించడానికి విశేషంగా అవకాశాలున్నవని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వం సాంఘిక భద్రతాశాఖ సాంఘిక సంక్షేమ సంస్థకు, స్వచ్ఛంద సంస్థలకు మధ్య సమన్వయ సాధన యంత్రాంగంగా ఉపయోగ పడవచ్చునని ప్రధాని తెలిపారు.

సాంఘిక సంక్షేమ సంస్థకు ఇచ్చిన అధికారాలను తగ్గించడం జరగబోదని, వీలైనంత స్వేచ్ఛగా అది పని చేయడానికి అనుమతించడం జరుగుతుందని ఆయన అన్నారు.

సూక్ష్మాన్ను, కాలేజీలను మరింత ఎక్కువగా ప్రారంభిస్తే చాలదని, గ్రామ ప్రాంతాలలో ప్రజలకు విషయ పరిజ్ఞానాన్ని కలిగించడం ప్రధానమని ఆయన నిశదంచేశారు.

అలాగే పారిశ్రామిక వాడలలో నివసించే వారికి ఆరోగ్య విషయాలను ఇతర ముఖ్యమైన విషయాలను బోధించడానికి కూడా సంఘ సేవకులకు ఎక్కువగా అవకాశాలున్న వన్నారు.

"దేశ రక్షణపట్ల ఇతోధిక శ్రద్ధ చూపాలి"

హైదరాబాద్‌లో వైమానిక సిబ్బంది శిక్షణ ముగింపుసభలో శ్రీ వై. బి. చావన్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 25—

దేశ రక్షణ "అకడమిక్" సమస్య కాదని, ఇది కోట్లాది ప్రజల జీవన్మరణ సమస్య అని, ముఖ్యంగా ఉత్తర సరిహద్దులలో ఇది ప్రధానమయిన సమస్యగా రూపొందినదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు ఉద్ఘాటించారు.

ఇక్కడకు పది మైళ్ళ దూరంలో వున్న హకీంపేటలో భారత వైమానిక దళానికిచెందిన జెట్ ట్రైనింగ్ విభాగంలో శిక్షణ పూర్తి చేసిన వైమానికులు, నావికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ శిక్షణ పొందిన వారిలో దేశభక్తి, ఆత్మ విశ్వాసం కలదని మాతృభూమి రక్షణకు దృఢ సంకల్పంతో కృషి చేయాలన్న ఆకాంక్ష కానవస్తున్నదని శ్రీ చావన్ అన్నారు.

వివిధ రక్షణ దళాల మధ్య సహకార, సమన్వయం ఉండవలసిన అవసరం కలదని ఆయన ఉద్ఘాటించారు. దేశరక్షణ భారాన్ని భుజాలపై వేసుకొన్న సైనికోద్యోగుల నాయకత్వంలోని ప్రమాణాలు లేవని ఆయన అన్నారు.

అంతకుముందు ఎయిర్ వైస్ మార్షల్ గోయల్ తన నివేదికలో ఇది అపూర్వమైన సంఘటన అని, అయిదు శిక్షణా సంస్థలలో శిక్షణపొందిన వైమానికులు కలసి ఒకచోట పెరేడ్ చేయడం ఇది రెండవ పర్యాయమని అన్నారు. దేశంలో జరిగిన వైమానిక సిబ్బంది పెరేడ్‌లలో ఇది చాలా పెద్దదనికూడా ఆయన పేర్కొన్నారు.

ఇక్కడ పట్టభద్రులైనవారు మాతృభూమి రక్షణ బాధ్యతలను తీసికొనడానికి అర్హులన్న విషయం ఈ పెరేడ్‌లో స్పష్టమౌతున్నదని అన్నారు.

ఈ పెరేడ్ అయిదు దళాలుగా పైలట్ ఆఫీసర్ దీపక్ యాదవ్ నాయకత్వాన జరిగింది. ఈ విన్యాసాలను వైమానిక దళ సిబ్బంది, నగరంలో పలువురు పెద్దలు తిలకించారు.

ఈ పెరేడ్‌ను సమీక్షించిన రక్షణ మంత్రి ఉత్తమ వైనికులకు పతకాలను, ట్రాఫీలను బహూకరించారు. రక్షణ మంత్రితో పాటు వైమానిక సిబ్బంది ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ కూడా వచ్చారు.

ఉత్తమ వైమానికునికి బహూకరించే మజుందార్ ట్రాఫీ పైలట్ ఆఫీసర్ డి. సి. సయ్యర్‌కు లభించింది. రవాణాలో ఉత్తమ వైమానికునికి బహూకరించే దాస్ గుప్తా ట్రాఫీ పైలట్ ఆఫీసర్ శ్రీ ఎస్. కె. దాస్‌కు లభించింది.

అత్యుత్తమ్ ఫ్యూయల్స్ ఆఫీసర్‌కు ఇచ్చే ప్రెసిడెంట్ ట్రోఫీ ఫ్లయింగ్ జె. వి. సింగ్‌కు వైమానికదళం ప్రధానాధికారి పతకాలు డి. యాదవ్, డి. కే. పాండే, జె. వి. సింగ్, సి. డి. శర్మ గారలకు లభించినవి.

ఈ ఉత్సవాన్ని తిలకించిన వారిలో హైదరాబాద్ మేయర్ శ్రీ ఎం. ఆర్. శ్యామారావు, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రిన్స్ ముకరంజా వున్నారు.

ఆహార విధానాల అమలు

మిగులు రాష్ట్రాలనుంచి పూర్తి సహకారం లభించడంలేదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం నేడక్కడ జరిగినప్పుడు వివిధ స్థాయిలలో ముఖ్యంగా రాష్ట్రాలలో ఆహార విధానాల అమలును గురించి పలువురు సత్యులు వివరించారు.

ఆహార పరిస్థితిని గురించి, ఈ సందర్భంగా ఇటీవల తీసికొన్న చర్యలను గురించి రెండున్నర గంటలసేపు చర్చించిన తర్వాత ఆహార విధానం [illegible] మొత్తంపై ఒకే పద్ధతిలో వుండాలన్న అభిప్రాయాన్ని కార్యవర్గం వెలిబుచ్చింది.

అవసరమైన సందర్భాలలో ప్రవేశపెట్టిన కంట్రోల్సు కచ్చితంగా అమలుజరిగేటట్టు చూడాలని, ఈ విషయంలో సహకరించని వారిపై తీవ్ర చర్యలు తైకొనాలని కార్యవర్గం సూచించింది.

పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎస్.ఎం. జోషి అధ్యక్షత వహించిన ఈసమావేశానికి కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హోం మంత్రి శ్రీ నందా ప్రణాళికా మంత్రి శ్రీ భగవాన్‌కూడా హాజరయ్యారు.

అందరి ఆమోదాన్ని పొందిన విధానాలను అమలు జరపడంలో కొన్ని రాష్ట్రాలనుంచి పూర్తి సహకారాన్ని పొందడంలో కేంద్రానికి కలుగుతున్న చిక్కులను శ్రీ సుబ్రహ్మణ్యం వివరించినట్టు తెలుస్తున్నది.

మిగులు రాష్ట్రాలు అని నిర్వహించగలమని హామీ యిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఆయన అన్నారట.

నేటి సమావేశం చర్చల సారాంశాన్ని పార్టీ ప్రతినిధి ఒకరు విలేకరులతో, వివిధ విధానాలు సక్రమంగా అమలుజరగక పోవడాన్ని గురించి చాలామంది సత్యులు ప్రస్తావించారని, ఈ కారణంగానే దేశంలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడుతున్నదని వారు పేర్కొన్నారని అన్నారు.

మిగులు రాష్ట్రాలు మొదట్లో అంగీకరించిన బాధ్యతలను సక్రమంగానిర్వర్తించడం లేదని విధానాల నిర్ణయం సమయంలో ఆమోదించబడని అంశాలవల్ల, నిబంధనలవల్ల చిక్కులేర్పడుతున్నవని కూడా వారు చెప్పారన్నారు.

ఈ ఏడాది పంటలు బాగున్నందునను, వ్యవసాయ పరిస్థితులు అనుకూలంగా వున్నందునను నిజానికి ఆహార పదార్థాల కొరతలేదని, మొత్తంమీద దేశానికి సరిపడినంతగా ఆహార పదార్థాలు సరఫరా అవుతున్నవని సత్యులు అభిప్రాయపడినట్టు ఆ ప్రతినిధి నిశదంచేశారు.

అయితే కొరత వున్నదన్న వాతావరణం కల్పించబడుతున్నదని, ఆహార ధాన్యాల రవాణాపై విధించబడిన కొన్ని ఆంక్షలు ఇందుకు కారణమని వారు వివరించినట్టు ఆయన తెలిపారు.

అఖిలభారత యువజన కాంగ్రెసు అరవ వార్షిక మహాసభకు పాటియాలా కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి వచ్చే జనవరి 16 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

30 మెగావాట్ల శక్తితో థర్మల్ విద్యుత్కేంద్రం

ఎన్నూర్‌వద్ద కాక, విజయవాడలో ఏర్పాటు చేయాలని సూచించినట్టు శ్రీ ఎ. సి. వెల్లడి

కొత్తగూడెం, డిసెంబర్ 25—

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో విజయవాడ-వాల్తేరు రైలు మార్గాన్ని విద్యుదీకరణ చేయు ప్రతిపాదనల దృష్ట్యా మద్రాసు వద్ద ఎన్నూర్‌వద్ద కాకుండా విజయవాడవద్ద 30 మెగావాట్ల థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని స్థాపించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించినట్టు రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడించారు.

ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంలో మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడకు వచ్చారు. కొత్తగూడెం వద్ద థర్మల్ కేంద్రాన్ని సాధ్యమైనంత త్వరలో నెలకొల్పాలని తాము అభిప్రాయపడుతున్నవని ఆయన అన్నారు.

వచ్చే ఏప్రిల్‌లో నెల్లూరు థర్మల్ కేంద్రం పని ప్రారంభించగలదని ఆయన అన్నారు. తొలి రెండునెలలు ఈ కేంద్రంలో అయిల్‌ను వినియోగిస్తారని, విదేశ బొగ్గును వాడడం జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రతి ప్రణాళికా కాలంలోను అదనంగా అయిదు వందల మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయాలనేది ప్రభుత్వం అభిప్రాయం అని అన్నారు.

నింగరేణి బొగ్గు గనుల ద్వారా లభించే బొగ్గును వినియోగించుకొనడానికి రాష్ట్రంలో పెద్దపెద్ద ప్రాజెక్టులు నెలకొల్పాలని నింగరేణి బొగ్గుగనుల మేనేజింగ్ డైరెక్టర్ మంత్రికి సూచించారు.

కిన్నెరసాని ప్రాజెక్టు ప్రాంతాన్ని మంత్రి సందర్శించారు.

ప్రధాని శాస్త్రితో మైసూరు నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— మైసూరు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప (ఎం. ఎల్. సి) నిన్న ఇక్కడ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నారు.

మైసూరు రెసిస్యూ ఆహార శాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప కూడా నిన్న సాయంకాలం శ్రీ శాస్త్రితో సమావేశం జరిపారు.

మైసూరు మంత్రివర్గంపై ఆరోపణలు

ప్రధాన మంత్రికి ప్రతిపక్షాల ప్రతినిధుల వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— మైసూరు ప్రతిపక్షాలకుచెందిన ఒక ప్రతినిధివర్గం నిన్న ఇక్కడ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని, శ్రీ నిజలింగప్ప మంత్రివర్గంపై తాము చేసిన అరోపణలలోని వాస్తవాలను గురించి వివరించారు.

మైసూరు శాసన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. శివప్ప నాయకత్వాన గల ఈ ప్రతినిధివర్గం శ్రీ నిజలింగప్ప మంత్రివర్గంపై తమ అరోపణలను ఈ నెలారంభంలో రాష్ట్రపతికి సమర్పించారు.

ఈ అరోపణలపై వెంటనే న్యాయవారణ జరిపించవలసిందిగా తాము ప్రధాన మంత్రిని కోరినట్టు ప్రతినిధివర్గానికి చెందిన వారొకరు తెలియజేశారు.

ఈ బృందం తరువాత శ్రీ జె. వి. కృపాలానీని కూడా కలుసుకొన్నారు. శ్రీ కృపాలానీ అవినీతి నిరోధక అఖిల పక్ష సదస్సు అధ్యక్షుడుగా వున్నారు.



మొన్న న్యూఢిల్లీలో కొత్తగా ఏర్పాటైన భారత భూగర్భ జల శాస్త్రవేత్తల సంఘానికి కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

లోకంతీరు

"కుటుంబ నియంత్రణ వారోత్సవాలకు వెళ్ళివస్తున్నాం. నాటకాలూ అవీ చాలా బాగున్నాయండీ!"

1964 డిసెంబర్ 26 శనివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
మార్గశిర బహుళ అష్టమి
అష్టమి : సా॥ 12.57
హస్త : రా॥ 12.21
వర్జ్యం : ఉ॥ 8.23 నుంచి 9.53 వరకు

1964 డిసెంబర్ 27 ఆదివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
మార్గశిర బహుళ నవమి
నవమి : సా॥ 1.25
చిత్త : రా॥ 1.44
వర్జ్యం: ఉ॥ 8.52 నుంచి 10.40 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

జవహర్‌లాల్ స్మృతి చిహ్నాలు

హిందూమతంలో విగ్రహారాధనకు విశేష ప్రాముఖ్యం వుండడంవల్లనే కావచ్చు, మనదేశంలో వ్యక్తి ఆరాధనకూడా ఎక్కువే. ప్రసిద్ధ వ్యక్తులకు వారి మరణానంతరం—ఒక్కొక్కసారి వారింకా సజీవులై వుండగానే—విగ్రహాలను ప్రతిష్ఠించే ఆచారం బహుశా ఏ ఇతరదేశంలోను లేనంతగా మనదేశంలో వుంది.

ఇది పూర్తిగా విరసించదగిన ఆచారమని మా ఉద్దేశం కాదు. కాని, దైవంపేరిట రాతి విగ్రహాలను పూజించి, వాటి వెనుకగల పరమార్థాన్ని విస్మరించినట్లే, మహాపురుషుల విగ్రహాలను నెలకొల్పడంతో సరిపెట్టి, వారి ఆదర్శాలకు తిలోదకాలివ్వడం తరుచుగా జరుగుతుంది. విజ్ఞానికి, ఆదర్శాలవరకు పోనక్కరలేదు; విగ్రహాన్ని ప్రతిష్ఠించిన మరునాడు దాన్ని, దానిలోని వ్యక్తిని విస్మరించిన సందర్భాలుకూడా వున్నాయి.

ఈ కారణంచేతనే, జవహర్‌లాల్ నెహ్రూకు విగ్రహాలను నెలకొల్పే ఆచారాన్ని ప్రోత్సహించరాదని స్మారక సంఘం వారు చేసిన విజ్ఞప్తిని మేము హర్షిస్తున్నాము. నెహ్రూ స్మృతి చిహ్నాలను గురించి మొన్న ఉప రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులు వెల్లడించిన విజ్ఞప్తులు ఎంతైనా అభినందించ దగినవని భావిస్తున్నాము.

ఈ విజ్ఞప్తులు కొత్త పంథాలో, నిర్మాణాత్మకంగా వుండడమే కాదు; స్మారక చిహ్నాల కొక వరవడి పెట్టే విగాకూడా వున్నాయి; నెహ్రూ ఆశయాలవలె ఉదాత్తంగా వున్నాయి.

తమ జీవిత కాలంలో సుప్రసిద్ధులైనవారిలో కొందరు మరణానంతరం విస్మృతి గర్భంలో పడిపోతారు. వారి వ్యక్తిత్వం ఎంత విలక్షణం, ఎంత ఉన్నతం అయినా కావచ్చు. కాని, వారు కన్ను మూసిన మరునాడు వారి విలోకం మరచిపోతుంది.

మరికొందరు ధ్రువతారలుగా ప్రకాశిస్తారు. తమ జాతి జీవితంతో వారు పెనవేసుకుపోతారు; తమ జాతిని కొన్ని తరాలపాటు—బహుశా కొన్ని శతాబ్దాల వరకు—ప్రభావితం చేస్తారు. తమ జాతి ఏ దిశగా పురోగమించవలసింది వారు స్థూలంగా నిర్దేశిస్తారు; ఎన్ని ప్రతిబంధకాలున్నా ఆ దిశలో పురోగమించడం ఆ జాతికి తప్పనిసరి కావడంచేత ఆ మహాపురుషులు తమగుడుగునా మన స్మృతిపథంలో మెదులుతారు. అట్టివారిలో నెహ్రూ ఒకరు.

అందుచేత ఆయనకు విగ్రహాలవసరంలేదు; స్మారక మందిరాలవసరంలేదు; నాణాలు, స్టాంపులు అవసరంలేదు. ఆయన ఆశయాలకు అభిముఖంగా మనం నడిచే ప్రతి అడుగు ఆయన కొక స్మృతి చిహ్నమే; మనం కొత్తగా నిర్మించుకునే ప్రతి పాఠశాల, ప్రతి సాంకేతిక కళాశాల, ప్రతి విశ్వవిద్యాలయం ఆయన కొక స్మారక మందిరమే; మనం పూర్తిచేయబోయే ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టు, స్థాపించే ప్రతి భారీ పరిశ్రమాగారం ఆయన విగ్రహమే; జాతి సమైక్యానికి, ప్రపంచశాంతికి మనం అంకితం చేసే ప్రతి పని ఆయన ఆరాధనే.

ఇవన్నీ నెహ్రూపట్ల మన కర్తవ్యాలు. వీటిని ప్రతి నిత్యం మనకు జ్ఞాపకంచేసే చిహ్నాలు, ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టి జాతికి మార్గదర్శకం కాదగిన కొన్ని సంస్థలుకూడా అవసరమే. అందుచేతనే, స్మారకసంఘం దేశ మంతటా నెహ్రూ విగ్రహాలను కాక, ఆయన కతి ప్రీతిపాత్రులైన బాల బాలికల వినోద, విశ్రాంతులకు, విద్యా శిక్షణకు వినియోగపడే నెహ్రూ భవనాలను నిర్మించడానికి నిర్ణయించింది; శాస్త్ర పరిశోధనలకు ఉపయోగపడే నెహ్రూ అకాడమీని నెలకొల్పడం మంచిదనిభావించింది; ఆయన నివసించిన తీన్‌మూర్తి భవనంలో ఆధునిక భారత చరిత్రకు సంబంధించిన గ్రంథాగారాన్ని స్థాపించాలని నిశ్చయించింది. ఇవన్నీ హర్షించదగిన విర్ణయాలే. ముఖ్యంగా నెహ్రూ జన్మదినాన్ని ప్రపంచ విద్యార్థుల ఉత్సవదినంగా పరిగణించడానికి "యునెస్కో" సంస్థ అంగీకరించడం మరింత సంతోషకరం.

నెహ్రూ స్మృతికి చిహ్నంగా చేయదలచిన ఈ పనులన్నీ కొంత ఖర్చుతో కూడినవి. అయితే, అవి దేశ జీవితానికి శాశ్వతోపయోగకరంగా వుండేవే కనుక వాటిపై పెట్టుబడి పెట్టడానికి, వాటి కవసరమైన విధులకు సహాయం చేయడానికి మనం వెనుకాడ నక్కరలేదు. అది మన పవిత్ర విధి కూడా.

నేపాల్ రాజుకు ఆర్. ఎస్. ఎస్. నాయకుని ఆహ్వానం

నాగపూర్ సందర్శించవలసిందిగా

నాగపూర్, డిసెంబర్ 25— వచ్చేనెలలో నాగపూర్ రావడానికి నేపాల్‌రాజు మహేంద్ర తన ఆహ్వానాన్ని అమోదించారని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ విన్న ఇక్కడ చెప్పారు.

రాజావెంట ఆయన పత్నిమణి, నేపాల్ ప్రధాని డాక్టర్ తులాగిరికూడా వస్తారని శ్రీ గోల్వాల్కర్ తెలియజేశారు.

నేపాల్‌రాజు జనవరి 14వతేదీన ఇక్కడకు వస్తారని, అరోజున మకర సంక్రాంతి నభలో ప్రసంగిస్తారని, శ్రీ గోల్వాల్కర్ చెప్పారు.

శ్రీ ఇందూలాల్ యాజ్నిక్‌చే విరశనదీక్ష ప్రారంభం

అహమ్మదాబాద్, డిసెంబర్ 25— మహాగుజరాత్ జనతా పరివత్తు అధ్యక్షుడు శ్రీఇందులాల్ యాజ్నిక్ నేడు పరివత్తు ఆఫీసులో ఏడురోజుల నిరాహారదీక్షను ప్రారంభించారు

గుజరాత్ రాష్ట్రీ ఆహార పరిస్థితిని చక్కబరచడానికి తగు చర్యలను తీసికొనవలసిన అవసరాన్ని కేంద్ర, రాష్ట్రీ ప్రభుత్వాలకు తెలియచెప్పడమే తన దీక్ష ఉద్దేశమని శ్రీ యాజ్నిక్ ప్రకటించారు.

అవసరమైతే శ్రీ యాజ్నిక్ తన నిరాహారదీక్షను నిరవధికంగా కొనసాగించ గలరని పరివత్తు కార్యాలయంవారు తెలియజేశారు.

ఇండియాలో కాశ్మీర్ విలీనాన్ని కరాచీ సమ్మతించదట

పాక్ విదేశాంగ మంత్రి భుట్టో ప్రగల్భాలు

కరాచీ, డిసెంబర్ 25— కాశ్మీర్‌ను ఇండియన్ యూనియన్‌లో విలీనం కాకుండా పాకిస్తాన్ తుదకంటా పోరాడ గలదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో నిన్న చెప్పారు.

పశ్చిమ పాకిస్తాన్‌లోని నవాబ్‌షాలో జరిగిన ఎన్నికల సభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో కలవడానికి పాకిస్తాన్ అనుమతించబోదని ఆయన చెప్పారు. కాశ్మీర్‌కు ఇండియాలో విలీనం చేసికొనడం వల్ల రాగల దాతణపరిణామం గమనించవలసిందిగాతాను భారత ప్రభుత్వాన్ని కోరానని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఎన్నికలను తమ ప్రయోజనాలకు వినియోగించుకొనాలని భారత నాయకులు యత్నిస్తున్నారనీ, అందువల్ల వారికి తగు గుణపాఠం చెప్పవలసి వుంటుందనీ శ్రీ భుట్టో చెప్పారు. కాశ్మీర్ ప్రజలకు త్వరలోనే స్వాతంత్ర్యాన్ని సాధించగలమని కూడా భుట్టో పేర్కొన్నారు.

చేనేత పరిశ్రమకు రంగుల సప్లయిపై కంట్రోల్

సరసమైన ధరకు విక్రయించకపోతే తప్పదని కేంద్ర మంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 25—

దేశంలో ఉత్పత్తి చేయు రంగులను చేనేత పారిశ్రామికులకు, చేనేత పరిశ్రమకు సరసమైన ధరకు సప్లయి చేయకపోయిన పక్షంలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొని, పంపిణీ, రంగుల విల్వలపై కంట్రోల్ విధించవలసివస్తుందని కేంద్ర వాణిజ్య శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి హెచ్చరించారు.

భారతీయ టారిఫ్ (సవరణ) బిల్లు చర్చకు మంత్రి నిన్న రాజ్యసభలో జవాబు చెబుతూ పై విధంగా హెచ్చరించారు. బిల్లును సభవారు అమోదించారు.

విదేశాలనుంచి దిగుమతి చేసుకొనని రంగులను రెండింతల ధరకు విక్రయిస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చినవని, రంగుల పరిశ్రమకు రక్షణ కల్పించడం జరిగిందని. అయితే అంతమాత్రాన రంగుల పరిశ్రమవారు సమాజాన్ని తమ దయా దాక్షిణ్యాలపై ఆదారపడేవిధంగా చేయడానికి సమ్మతించమని మంత్రి అన్నారు.

శాంతివనంలో నెహ్రూ సూక్తులతో శిలా ఫలకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25— దట్టమైన రేప్లవనంగా రూపొందుచున్న శాంతివనంలో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సూక్తులు లిఖించబడిన శిలాఫలకాలను ప్రతిష్ఠించాలని శాంతివనం అభివృద్ధి వ్యవహారాల సంఘం నిర్ణయించింది. ఈ సంఘానికి శ్రీ మతి ఇందిరాగాంధి అధ్యక్షురాలు. ఈ సంఘం తొలి సమావేశం మొన్న యిక్కడ జరిగింది. అక్కడి వల్లపు ప్రాంతాలను వర్షాకాలంలోగా మెరకచేసి, చెట్లను నాటడం మొదలెట్టాలని ఈ సంఘం నిర్ణయించి, ఏపే రకం మొక్కలను నాటాలో నిర్ణయించడానికి శాంతివనం పటాన్ని తయారుచేయ వలసిందిగా భవన నిర్మాణ శాస్త్రవేత్తను ఈ సంఘం కోరింది రహదారి పొడవునా రంగు రంగుల పూల చెట్లు వేస్తారు.

ప్రధాని శాస్త్రి వారణాసి ఆగమనం

వారణాసి, డిసెంబర్ 25— ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి ఢిల్లీనుంచి నేటిఉదయం ఇక్కడికి వచ్చారు. ఆయన ప్రయాణం చేసిన ప్రత్యేక విమానం ఇక్కడికి సుమారు 16 మైళ్ళ దూరంలోవున్న బాబత్పూరు విమానాశ్రయానికి సరిగా 10.20 గంటలకు చేరుకున్నది.

తన సతీమణి శ్రీమతి లలితాదేవి సమేతంగా ఇక్కడికి వచ్చిన శ్రీ శాస్త్రికి విమానాశ్రయంలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథ్‌దాస్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి, కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ డాక్టర్ కరణ్‌సింగ్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఖమ్మం జిల్లాలోని 539 దేవాలయాల అక్కౌంట్లు

సక్రమంగా నిర్వహించడానికి ప్రత్యేక అధికారి నియామకానికి యోచన

హైదరాబాద్, డిసెంబర్ 25— ఖమ్మం జిల్లాలో గల 539 దేవాలయాల అక్కౌంట్లను సక్రమంగా నిర్వహించడానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టరును నియమించాలని సంకల్పించినట్టు నిన్న ఇక్కడ దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలోని దేవాలయాల నిధులను ఇప్పటి మాదిరిగా గవర్నమెంటు ట్రెజరీలో కాక షెడ్యూల్ బ్యాంకులలో జమకట్టాలని ఆయన సూచించారు.

ఖమ్మం జిల్లాలో పర్యటన జరిపి వచ్చిన విద్యుత్ మంత్రి శ్రీ వెంకట్రామయ్య పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని దేవాలయాల వ్యవహారాలు తనకెంతో ఆశ్చర్యాన్ని కలిగించినవన్నారు.

పెక్కు దేవాలయాల విషయంలో ఆదాయాన్ని తహసీల్దార్ వసూలు చేస్తున్నారనీ, గవర్నమెంట్ ట్రెజరీలో సొమ్మును జమకట్టక పోవడం చాల తరచుగా జరగుతున్నదని ఆయన చెప్పారు.

కొందరు తహసీల్దార్లను తాను ప్రశ్నించగా దేవాలయాల ఆర్థిక పరిస్థితి గురించి వారు సరిగా సమాధానమివ్వలేక పోయారనీ, పెక్కు దేవాలయాలలో పెద్దయెత్తున నిధులను స్వాహాచేయడం జరగుతున్నట్టు తనకు అర్థమౌతున్నదనీ, కొత్తగూడెం తహసీల్దారు ఒక్కరే అక్కౌంట్లను నిర్వహిస్తున్నట్టు తాను కనుగొన్నానని, ఆయనకూడా రెండుసంవత్సరాలనుంచి మాత్రమే అక్కౌంట్లు నిర్వహిస్తున్నారని మంత్రి శ్రీ వెంకట్రామయ్యచెప్పారు.

అన్నపరెడ్డిపల్లిలో తాను సందర్శించిన వెంకటేశ్వర దేవాలయాన్ని గురించి తెలియజేస్తూ, దాదాపు 2800 ఎకరాల భూమి వున్నప్పటికీ చాలభాగం పదేళ్ళుగా అటవీశాఖ ఆధీనంలోనే వున్నదనీ, ఈ విషయాన్ని చర్చించడానికి తాను అధికారుల సమావేశాన్ని ఏర్పాటుచేశాననీ, దేవాలయ అధికారులకు వెంటనే 1200 ఎకరాల భూమిని అప్పగించ డానికి అటవీశాఖ అంగీకరించిందనీ, అటవీ ఉత్పత్తులను అమ్మడం ద్వారా వెంటనే తొమ్మిది లక్షల వరకు ఆదాయాన్ని సంపాదించ వచ్చునని, అటు తర్వాత సాలుకు ఒకలక్షదాకా రాబడి రాగలదనీ మంత్రి తెలిపారు.

భద్రాచలంలోని అంబ సత్రం గురించి పేర్కొంటూ ఈ సంస్థకు దాదాపు అయిదు వేల ఎకరాల భూమి వున్నప్పటికి దాని ఆదీ

(మిగతా 3 వ కాలంలో)

దినవాక్యం

గుంటూరులో స్వామివివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపనకు విజ్ఞప్తి

మహనీయుల విగ్రహాలను ప్రతిష్ఠించడం, వారి జయంతి ఉత్సవాలనుజరిపి, వారి బోధనలను, సత్కర్మలను పదేపదే జ్ఞాపకం చేసికొని ఆదరించడం మన ధర్మం.

హిందూ సంస్కృతి మహోన్నత సందేశాలను వాదవాదాల వెడజల్లి, హైందవ ధర్మాలను విదేశాలలో వ్యాప్తి చేసిన మహనీయులలో స్వామి వివేకానంద అగ్రగణ్యుడు. వివేకానంద స్వామి శత జయంత్యుత్సవాల సంవత్సర కాలంగా భారతీయులెల్లరు జరుపుకొంటున్న సంగతి అందరెరిగినదే.

అట్టి మహనీయునకు తగు స్మారక చిహ్నా నిర్మాణం ఇంతవరకు గుంటూరు వంటి విజ్ఞాన,వాణిజ్యకేంద్రంలో లేకపోవడం విచారకరం. ఆ మహనీయునకు తగు స్మారక చిహ్నం, స్వామి వారి విగ్రహరూపంగా గుంటూరు నగరంలో, హిందూ కళాశాల సమీపాన వున్న ప్రభుత్వ స్త్రీల కళాశాల వసతి గృహం దగ్గరగా నెలకొల్పడం మన విధి.

స్వామి వారి 102 వ జన్మదినోత్సవం జనవరి 12 వ తేదీ కనుక నగరంలోని వివిధ సాంస్కృతిక, సాంఘిక, సాహిత్య, విద్యా, వాణిజ్య సంస్థలు ప్రతి ఒక్కరు ఆ నాడు స్వామిజీ జన్మదినోత్సవం జరిపి గుంటూరులో వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపనకు ప్రతిజ్ఞ స్వీకరించి తగు ఆర్థిక సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

వనమా పూర్ణచంద్రరావు,
కార్యదర్శి, సావరిన్ క్లబ్, గుంటూరు.

• • •

శ్రీరామ జయంతీ వ్రత కల్పము

"శ్రీరామజయంతీ వ్రత కల్పము" అనే పేరుతో గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా పొన్నూరు గ్రామ కాపురస్తులు బ్రహ్మశ్రీ పెండ్యాల సాంబమూర్తి కుమారులగు శ్రీ సీతారామస్వామి సిద్ధాంతిచే తెనుగు భాష్యర్య సహితంగా ఒక గ్రంథం 1909 వ సంవత్సరంలో విజయవాడ దుర్గా ముద్రాక్షరశాలయందు ముద్రింపబడింది. ఆ గ్రంథం శ్రీరామ వ్రతము చేసుకొనువారికి అత్యంతోపయోగకరమైనది.

ఇప్పటికి ఏబదియైదు సంవత్సరాల క్రిందట వ్రాయబడిన ఆ గ్రంథం శిథిలమై, అక్షరాలుకూడ గుర్తింప వీలుకాని పరిస్థితిలో ఒకప్రతి దైవికంగా లభ్యమైనది. అందుకొన్ని పుటలు కూడ పోయినవి ఆ గ్రంథమును భక్తజనుల ఉపయోగమునకై మరల ముద్రింప తలంపు కలిగినది. కాని సంపూర్ణ గ్రంథం లభించలేదు. కనుక ఆనాటి పెద్ద లెవరి దగ్గరనైనా ఆ గ్రంథ మున్నదేమో వారు వెంకి నాకు పంపిన మరల ముద్రింపగలను. ఆనాటి పెద్దలుగాని, శ్రీసీతారామస్వామి సిద్ధాంతిగారి నెరిగిన తరువాత వారుగాని, తమ దగ్గర ఆ గ్రంథమున్న నాకు పంప ప్రార్థన. విలువైన గ్రంథము.

పి. ఎస్. లలితా ప్రసాదం,
తెలుగు పండితుడు,
టి. ఎం. రావు హయ్యర్ సెకండరీ స్కూల్,
భట్టిప్రోలు, రేపల్లె తాలూకా,
గుంటూరు జిల్లా.

• • •

సంజీవనగర్‌లో పోస్టల్ వసతులు

నంద్యాల పట్టణంలోని "సంజీవనగర్" (కాలనీ)లో ప్రస్తుతం ఒక సబ్‌పోస్టాఫీసు ఉన్నది. ఈపోస్టాఫీస్ వున్నంతలో చక్కగా పనిచేస్తున్నది. కాని, సంజీవనగర్‌నుంచి పట్టణంలోఉన్న హెడ్ పోస్టాఫీసుకు దాదాపు మైలుదూరం వున్నది. సంజీవనగర్‌లో సెంట్రల్ ఎక్సైజ్, సహకార భూమి తనఖా బ్యాంకి, వాణిజ్యవస్త్రుల కార్యాలయం, గృహనిర్మాణసంఘ కార్యాలయం, డివిజనల్ పంచాయతీ ఆఫీసువంటి ముఖ్యమైన ఆఫీసులెన్నో ఉన్నాయి. న్యాయవాదులు, ఉన్నత ప్రభుత్వోద్యోగులు ఇక్కడ వున్నారు. వీటన్నింటిదృష్ట్యా ఈ సబ్‌పోస్టాఫీసుకు కొన్ని అదనపు సౌకర్యాలను కల్పించవలసిన అవసరం ఏర్పడింది.

ఈ సబ్ పోస్టాఫీసులో స్టాంపులు, కవర్లు మున్నగు వాటిని విక్రయించడానికి, పోస్టాఫీసు పనిలో ఒకటి రెండు విభాగాలను నిర్వహించడానికి ఒక గుమాస్తాను నియమించాలి, టెలిఫోన్‌బూత్ ఒకటి ఏర్పాటు చేయడముఖ్యం. డెలివరీ ఆఫీసును ఇక్కడ ఏర్పాటు చేయాలి. టెలిగ్రామ్ సెక్షన్‌నుకూడా ఏర్పాటుచేసిన సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతున్న సంజీవనగర్‌కు తంతి-తపాలాశాఖవారు ఎంతో మేలు చేసినవారు కాగలరు.

నరిశేపల్లి లక్ష్మీనారాయణ,
(భారత్‌సేవక్ సమాజ్)
నంద్యాల.

• • •

రైల్వే వినియోగదారుల సలహాలు, సూచనలకు విజ్ఞప్తి

విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రతింపుల సలహా సంఘ సమావేశం ఫిబ్రవరి మొదటి వారంలో మావర్లలో జరుగుతుంది. విజయవాడ డివిజన్‌లో గల రైల్వే స్టేషన్‌లలో కావలసిన నడుపాయాలను, రైళ్ళ రాకపోకలకు చేయవలసిన మార్పులను, చేర్పులను, సరకుల రవాణాలలో జరుగుతున్న అసౌకర్యాలను, వ్యాగన్ల సప్లయిలో జరుగుతున్న విలంబనను గురించి వ్రాతసంస్థలు, ప్రయాణికులసంఘాలు, వాణిజ్యసంఘాలు, ఆసక్తిగల ఇతరులు పూర్తి వివరాలతో ఈ క్రింది చిరునామాకు జనవరి పదవతేదీలోపుగా తెలియపరచిన జరగబోయే సలహా సంఘం సమావేశంలో చర్చనీయాంశాలుగా చేర్చబడును. సహకరించ ప్రార్థన.

మద్దాల రాజారావునాయుడు,
వీరవాసరం, పశ్చిమగోదావరి జిల్లా.

• • •

ఓటర్ల లిస్టులో 'దూదేకులు' పదం

ఓటర్ల లిస్టులో "దూదేకులు" అనే పదం వున్నది. ఆ పదం వున్నందున చాలాబాధగా వున్నది. రాబోయే ఎలక్షన్‌లలైనా ఓటర్ల లిస్టులో వున్న "దూదేకులు" అనే పదం బదులు "నూర్‌బాషా" అనే పదం అచ్చు వేయించ గలందులకు ప్రార్థిస్తున్నాను.

మస్తాన్,
జగ్గన్నపేట, కృష్ణాజిల్లా.

ప్రపంచ రాజకీయాలు

అలీన విధానానికి విల్సన్ ప్రభుత్వం సమర్థన

భారత ప్రధాని శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి బ్రిటన్‌ను సందర్శించడం కాలాన్ని వృథాచేయడమేనని ఇక్కడ కొంతమంది భావించారు. శ్రీ శాస్త్రి పర్యటనవల్ల ప్రయోజనకరమైన పరిణామాలు లభించలేదని వీరివాదన.

ఇదేగాక, ప్రధాని విల్సన్ అమెరికా సందర్శించడమంటే, "నాటో" యుద్ధవిధానాలకు బ్రిటన్ మరొకసారి తలవంచినట్టయినదనీ ఈనిరాశావాదులు ప్రచారం చేస్తున్నారు. ఇట్టి వారిని ఎదుర్కొనడం మావంటి వారి కర్తవ్యం.

ఇటు ఇండియా - బ్రిటన్‌లమధ్య గానీ అటు అమెరికా - బ్రిటన్‌లమధ్యగానీ కొందరపాటుగా ఎట్టి ఒప్పందాలు జరుగకపోవడం వహేతుకమనే చెప్పాలి. అంతర్జాతీయ సంబంధాల విషయంలో ప్రతిచోట విభేదాలు ఎక్కువవున్నట్టు ఈ తరుణంలో శ్రీ శాస్త్రి - విల్సన్‌ల మధ్య జరిగిన చర్చలు, విల్సన్-జాన్సన్‌ల - మధ్య జరిగిన చర్చలు పలప్రదమైనవనే చెప్పకతప్పదు.

ప్రధాని విల్సన్, ఆయన ప్రభుత్వంలోని ఇతరపక్షాలు ప్రధాని శ్రీ శాస్త్రికి అత్యంత సుహృద్భావపూర్వకంగా ఇచ్చిన స్వాగతానికి వంకపెట్టించిన వార్తలకు రాజకీయ కారణాల రీత్యా ఇక్కడి పత్రికలు తగు ప్రచారమివ్వలేదు.

ఏ విషయంలోనైనా తమకంటే ఇండియాకే అధిక తర ప్రాధాన్యమిస్తున్నారని ముఖ్యంగా పాకిస్తానీయులు ఫిర్యాదు చేయవచ్చునేమోనని ఈ పత్రికలు భావించాయి కాబోలు.

సాధారణంగా "గోడమీద పిల్లివాటంగా" వుండే ఈ పత్రికలు విరాశేషణీయమైన ఈ చర్యలకు సంబంధించిన వార్తలకు ప్రాధాన్య మివ్వకపోవడానికి ఎట్టి కారణం కనిపించడం లేదు.

"నాటో" కూటానికి చెందిన అనేక ప్రమాదకరమైన ఒప్పందాల విషయంలో భారత ప్రభుత్వంతోపాటు, విల్సన్ ప్రభుత్వంకూడా వైముఖ్యంతోనే వున్నదనేది వాస్తవవిషయం.

ఇండియా అనుసరిస్తున్న అలీన విధానాన్ని మాజీ టోరీ ప్రభుత్వం సభా వ్యతిరేకిస్తూనే వచ్చింది. అదే అలీన విధానాన్ని లేబరు ప్రభుత్వం వరప్రసాద మన్నట్లుగా వరిగణిస్తున్నది.

లండన్ లేఖ
పాలా వైకింగ్

తాము ఉత్తమమైనదిగా పరిగణించిన విధానాన్ని (అలీన విధానం) శ్రీశాస్త్రికూడా అనుసరిస్తున్నందుకు లేబరుపార్టీ మంత్రులు శ్రీ శాస్త్రికి అభినందనలు తెలియజేశారు. అలీన విధానానం ఒక్క ఇండియాకే కాక, బ్రిటన్‌కు, మిగతా ప్రపంచానికి కూడా "వరప్రసాదం" వంటిదన్న భావాన్ని బ్రిటిష్ మంత్రులు వెలిబుచ్చారు.

యుద్ధాన్ని ప్రేరేపించే శక్తులను అణచివేయడం ముఖ్యవిషయ. ప్రపంచంలో మూడవ కూటంగా ఏర్పడుతున్నట్టి అనేక స్వతంత్రదేశాల తోడ్పాటుతో ఈ చర్య సాధ్యపడగలదు.

బ్రిటన్ బయటపడి అలీన విధానాన్ని చేపట్టడానికి ఇంకా సమయంరాలేదు. అనేక సంవత్సరాలుగా ఒప్పందాలలో తలదూర్చి వున్నందున వాటిని త్రెంచుకొని ఒక్కరాత్రిలో బయటపడడం అసాధ్యం. కాని ఇందుకు అవసరమైన ప్రయత్నాలను ఇప్పటినుంచే ప్రారంభించవచ్చును.

ప్రెసిడెంట్ జాన్సన్‌తో ప్రధాని విల్సన్ జరిపిన సమావేశం పైననేమి తెలిసిన కార్యక్రమానికి తోడ్పడేదే.

ప్రధాని నెహ్రూ అనుసరించిన విధానాన్ని విడనాడబోమని శ్రీ శాస్త్రి స్పష్టీకరించిన విషయం. చైనా అణ్వస్త్రాన్ని ప్రయోగించినందువల్ల ఇండియా కూడా అణ్వాయుధాలను తయారుచేసుకొనవచ్చునన్న సూచనలను తిరస్కరించిన విషయం విల్సన్ మనసులో బాగా నాటుకుపోయినది.

అణ్వస్త్రాలను వ్యాప్తి చేయరాదన్న అత్యంత ప్రధానమైన సమస్యపై విల్సన్-శాస్త్రి అంగీకారానికి వచ్చారు, విల్సన్-జాన్సన్‌లు కూడా ఈ సమస్యపై ఏకాభిప్రాయానికి వచ్చారు. ఇక్కడ మరొక ముఖ్య విషయాన్ని చెప్పవలసి వున్నది. "నాటో" కూటానికి సమష్టి అణ్వస్త్ర దళాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై తుది నిర్ణయాన్ని వాయిదా వేయించడంలో విల్సన్ ఘన విజయాన్ని సాధించారు.

అమెరికాలో ప్రచ్ఛన్న యుద్ధ విధానాల తిరోగమనం

అమెరికాలో ప్రచ్ఛన్న యుద్ధ విధానాల తిరోగమనానికి ప్రాతిపదికలు స్థిరపడినవనే చెప్పవచ్చు.

అన్ని అంతర్జాతీయ సంఘాల స్వభావం కూడా మారిపోతున్నది. ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణానికి బదులు, అయుధాల వ్యాప్తి నిరోధానికి ప్రాధాన్యం హెచ్చుతున్నది.

మన కాలంలో ఈ మార్పు రావడం విచిత్రమే. తమ తమ పాత సిద్ధాంతాలను మొండిగా పట్టుకుని వ్రేలాడే ఉభయ పక్షాల వారు (పెట్టుబడిదారీ-కమ్యూనిస్టు కూటాలు) ఒకరి పట్ల మరొకరికి - ముఖ్యంగా చైనా, పశ్చిమ జర్మనీలకు- సానుభూతి ఒక్కసారిగా కలగడం ఆశ్చర్యకరంగానే వున్నది.

అద్భుతమైన శాస్త్ర విజ్ఞానం

ప్రజలకు సత్వరంగా సమాచారాన్ని అందివ్వడంలో టెలివిజన్, రేడియోలు ప్రధాన సాధనాలుగా రూపొందినవి.

ఇవి నేడు అనేక రీతులలో బాగా అభివృద్ధి చెందినవి.

కాని అన్ని శాస్త్రాలలోకి అత్యంత అసక్తి దాయకమైనది ఖగోళశాస్త్రమే. అందులోను అధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రోదసీపరిశోధనలుకూడా నిర్వహించబడుతున్న ప్రస్తుత దశలో మున్నెన్నడటికంటే ఇప్పుడే ఈ శాస్త్రానికి ప్రాధాన్యం మరింతగా హెచ్చింది.

పత్రికలలో గ్రంథాలను సమీక్షించడానికి ప్రస్తుతం ఎక్కువ స్థలాన్ని కేటాయిస్తున్నారు "గ్రహాల పరిశోధన" అనే గ్రంథం ఇటీవల సమీక్ష చేయబడింది. ఈ గ్రంథాన్ని ఎ. ఎ. ఫ్రిస్ అనే రష్యన్ శాస్త్రవేత్త రచించాడు. ఈ రచయిత ఆత్యాధునికమైన కొత్త విషయాలను స్వీయప్రతిభతో వ్రాసినట్టు కనిపిస్తున్నది.

సౌరమండలంలో గల గ్రహాలలో ప్రాణికోటి వున్న పక్షంలో వాటి ఆయుఃప్రమాణం చాలా స్వల్పంగా వుండగలదని, ఆ గ్రహాలలో అతి ఉష్ణంలేదా అతిశీతలం వుంది, ఆక్సిజన్ మొదలైన ప్రాణవాయువులు లేకపోవడమే ఇందుకు కారణమని ఇంతవరకు భావించ బడుతున్నది. కాని ప్రొఫెసర్ ఫ్రిస్ ఇందుకు భిన్నమైన అభిప్రాయాన్ని తెలియజేశాడు.

అన్ని గ్రహాలకు వెనుకనున్న ప్లూటో గ్రహంపై ప్రాణికోటి ఆయుఃప్రమాణం, అక్కడ "ఫ్లోరిన్" వుండబట్టి హెచ్చుగానే వుండవచ్చునని, ఆ గ్రహంపై వుండే అతి శీతల వాతావరణం ప్రాణికోటిలో చైతన్యం పెంపొందడానికి దోహదం చేయగలదని వ్రాశాడు. ఈ శాస్త్రవేత్తకుగనుక ఆ గ్రహానికి ఎప్పటికైనా వెళ్ళడం తటస్థిస్తే మరింత అద్భుతమైన విషయాలను కనుగొనగలడని భావించవచ్చు

ఆక్సిజన్ లేకుండా ప్రాణికోటి వుండదని చాలామంది భావిస్తున్న సమయంలో రష్యన్ శాస్త్రవేత్త ప్రకటించిన అభిప్రాయంపట్ల శాస్త్రజ్ఞులు సయితం ఆశ్చర్యపడుతున్నారు.

ఇతర గ్రహాలలో ప్రాణికోటి మనగలగడానికి మన చుట్టువున్న వాతావరణమే అవసరమని భావించనక్కర లేదన్న సూచనను వినడం నాకిది కొత్త కాదు. పూర్తి భిన్నమైన రసాయన వస్తువులుగల వాతావరణంలో కూడా ప్రాణికోటి వుండే అవకాశం కలదని విశ్వసించ బడుతున్నది.

క్రిస్‌మస్ పేడుకల సన్నాహాలు

ఇండియా అభివృద్ధి చెందుతున్నదశలోనే ఇంకా వున్నప్పటికీ, ఇతర దేశాలవలె గందరగోళ పరిస్థితిలో లేదు. కాని బ్రిటన్ పరిస్థితి ఇందుకు భిన్నంగా వున్నది.

క్రిస్‌మస్ పండుగ అయిదారు వారాలు ముందు వున్నదనగానే ప్రస్తుతం ఇక్కడ పూర్తిగా గందరగోళ పరిస్థితి తలయెత్తింది. రోడ్లపైనా, టెలిఫోన్‌లలోను, పోస్టల్ సర్వీసులలోను మరింత గందరగోళంగా వున్నది. లండన్ నగరంలో ఒక మ

రిసెర్చి & డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్.

రక్షణ మంత్రిత్వ శాఖ.

ఈ సంస్థకు చెందిన వివిధ ఎస్టాబ్లిష్‌మెంట్లు/ లేబరేటరీలలో ఈ దిగువ పేర్కొన్న శాశ్వతిక ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. కొన్ని ఉద్యోగాలు షెడ్యూల్డు కులాలు/తెగలకు చెందిన అభ్యర్థులకు కేటాయించబడినవి. వారు లభించనట్లయితే రిజర్వ్ చేయబడినవిగా పరిగణించబడును. ప్రతి ఉద్యోగానికి ఎదురుగా చూపిన వయోపరిమితి, మాజీ సైనికులకు ప్రాంతాలయిన గోవా, దయ్యూ, డామన్ నివాసులకు 3 ఏండ్లకు, షెడ్యూల్డు కులాలు/ తెగల అభ్యర్థులకు 5 ఏండ్ల వరకు సడలించబడును. ప్రత్యేక అర్హతలు గలవారికి ఎక్కువ ప్రారంభ జీతం యివ్వబడును. ఎన్నిక చేయబడిన అభ్యర్థులు ఇండియాలో ఎక్కడికైనా బదిలీ చేయబడడానికి, మరియు ఫీల్డ్ సర్వీసుకు అర్హులు.

i. డిఫెన్స్ లేబరేటరీ, జోధ్‌పూర్.

(1) ఒక అసిస్టెంట్ ఫోర్మన్ (షెడ్యూల్డు కులాలు / తెగల అభ్యర్థులకు రిజర్వ్ చేయబడినది) అర్హతలు: తగినటువంటి ప్రాక్టికల్ అనుభవంతో మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ. జీతం. రు. 370_20_450_25_500. వయస్సు: 18_35 ఏండ్లు.

(2) ఒక ఛార్జిమన్ గ్రేడ్ ii (షెడ్యూల్డు తెగల అభ్యర్థికి రిజర్వ్ చేయబడినది.) అర్హతలు: వర్క్‌షాపులో 3 ఏండ్ల అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా, జీతం- రు 250_10_290_15_380. వయస్సు 18_35 ఏండ్లు.

(3) ఒక సివిలియన్ స్టోర్ కీపర్ గ్రేడ్ iii (షెడ్యూల్డ్ తెగల అభ్యర్థికి రిజర్వ్ చేయబడినది.) అర్హతలు; స్టోర్ కీపింగ్‌లో 2 ఏండ్లు అనుభవంతో డిగ్రీ. జీతం: రు. 200_8_280_10_300. వయస్సు 18_25 ఏండ్లు.

(4) ఒక సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్ అర్హతలు: ముఖ్యంగా లేబరేటరీ అనుభవంతో ఫిజియాలజీ/బయోకెమిస్ట్రీలో ద్వితీయ శ్రేణి ఎం. ఎస్‌సి. జీతం, రు 325_15_475_ఇ బి_20_575. వయస్సు; 18_35 ఏండ్లు.

(5) ఒక జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్ గ్రేడ్ ii (షెడ్యూల్డు కులం అభ్యర్థికి రిజర్వ్ చేయబడినది.) అర్హతలు: ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు మేథమెటిక్స్ మెయిన్ సబ్జక్టులుగా బి. ఎస్‌సి. డిగ్రీ. జీతం, రు 150_5_160_8_240_ఇబి_8_280_10_300. వయస్సు: 18_35 ఏండ్లు.

ii. సోలిడ్ స్టేట్ ఫిజిక్స్ లేబరేటరీ, ఢిల్లీ.

ఒక అసిస్టెంట్ ఫోర్మన్. అర్హతలు: తగినటువంటి ప్రాక్టికల్ అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ లేదా దానికి సమానమయినది. జీతం. రు. 370_20_450_25_500. వయస్సు 18_35 ఏండ్లు.

iii. ఫైర్ సర్వీస్ రిసెర్చి డెవలెప్‌మెంట్ మరియు ట్రైనింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్, ఢిల్లీ కంటోన్మెంట్.

(1) ఒక సైనోగ్రావర్. (షెడ్యూల్డు తెగల అభ్యర్థికి రిజర్వ్ చేయబడినది.) అర్హతలు; సరిగా షార్ట్‌హ్యాండ్‌లో నిముషానికి 100 పదాలు, మరియు టైపింగ్ నిముషానికి 40 మాటలు వేగంతో మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమయినవి. జీతం 110_3_131_4_155_ ఇబి_4_175_5_180 మరియు నెలకు రు 20/- ప్రత్యేక జీతం యివ్వబడును. వయస్సు : 18_21 ఏండ్లు.

iv రిసెర్చ్ & డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఇఎన్‌జి ఆర్ ఎస్.) డిగ్‌హి, పూనా.

(1) ఒక స్టోర్ కీపర్ గ్రేడ్ iv. అర్హతలు స్టోర్‌కీపింగ్‌లో ఏడాది అనుభవంతో గ్రాడ్యుయేట్, జీతం రు 150_5_160_8_240 వయస్సు : 18_25 ఏండ్లు.

v. ఇన్‌స్ట్రుమెంట్స్ రిసెర్చ్ & డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, డెహ్రాడూన్.

(1) ఇద్దరు సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు. (షెడ్యూల్డు కులం మరియు షెడ్యూల్డు తెగ అభ్యర్థులకు రిజర్వ్ చేయబడినది.) ఒక ఉద్యోగానికి అర్హత: ఒక ప్రముఖ ఫ్యాక్టరీ లేదా పరంలో కొంత అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ. మరొక ఉద్యోగానికి కొంత రిసెర్చ్/లేబరేటరీ అనుభవంతో ఫ్యూర్ అప్లయిడ్ ఫిజిక్స్‌లో ద్వితీయ శ్రేణి ఎం. ఎస్‌సి. డిగ్రీ. జీతం; రు 325_15_475_ఇబి_20_575 వయస్సు: 18_35 ఏండ్లు.

(2) ఇద్దరు జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు, గ్రేడ్ ii. (షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు కేటాయించబడినవి.) అర్హతలు: ముఖ్యంగా ప్రథమ లేదా ద్వితీయ శ్రేణి బి. ఎస్‌సి. ఫిజిక్స్‌లో. జీతం. రు. 150_10_250_ఇబి_10_290_15_320. వయస్సు: 18_35 ఏండ్లు.

(3) లైబ్రేరియన్. (షెడ్యూల్డు కులాల అభ్యర్థికి రిజర్వ్ చేయబడినది) అర్హతలు: లైబ్రరీ సైన్స్‌లో డిప్లొమాతో గ్రాడ్యుయేట్. జీతం, రు 150_10_250_ఇబి_10_290_15_320. వయస్సు: 18_30 ఏండ్లు

vi. డిఫెన్స్ రిసెర్చ్ లేబరేటరీ (మెటీరియల్స్) కాన్పూర్

(1) ఒక ఫోర్మన్. షెడ్యూల్డు కులం అభ్యర్థికి రిజర్వ్ చేయబడినది.) అర్హతలు: ఒక గుర్తించబడిన సంస్థలో 2 ఏండ్లపైగా ప్రాక్టికల్ అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేదా దానికి సమానమయినది. జీతం. రు 450_25_575. వయస్సు: 18_35 ఏండ్లు.

vii. డిటాచ్‌మెంట్ డిఫెన్స్ రిసెర్చ్ లేబరేటరీ (మెటీరియల్స్) గ్వాలియర్.

(1) ఇద్దరు సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు. అర్హతలు. డ్రగ్స్ మరియు యాంటి బైయోటిక్స్ రంగంలో ఏడాది అనుభవంతో ఫార్మాకాలజీ/ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ/కెమిస్ట్రీ/బయాలజీలో ద్వితీయశ్రేణి మాస్టర్స్ డిగ్రీ. జీతం, రు 325_15_475_ఇబి_20_575. వయస్సు. 18_35 ఏండ్లు.

(2) అయిదుగురు జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు గ్రేడ్ i (షెడ్యూల్డు కులానికి 4 ఉద్యోగాలు, షెడ్యూల్డు తెగ అభ్యర్థులకు ఒక ఉద్యోగం రిజర్వ్ చేయబడినవి.) అర్హతలు; ముఖ్యం, హైపోలమర్ కెమిస్ట్రీ/ఆర్గానిక్ టెక్నాలజీ లేదా హై పోలిమరీ టెక్నాలజీ/ఇనార్గానిక్ కెమిస్ట్రీలో స్పెషలైజేషన్‌తో ఫిజికల్ కెమిస్ట్రీ/ఫార్మసీ/బి ఆలజీ/ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఎం. ఎస్‌సి. వాంఛనీయం. పటమన్స్/సాలసిటాలజీ/సింథసిస్ రంగాలలో పరిశోధనానుభవం మరియు ఇనార్గానిక్ కెమిస్ట్రీకి సంబంధించిన హైపోలిమర్స్ ఇన్వెస్టిగేషన్ ఎనాలసిస్‌ల ఇవాల్యుయేషన్/హైపోలిమర్స్ ప్రాసెసింగ్ మరియు మోల్డింగ్ పని చేయడంలోను, నడపడంలోను, అనుభవం. జీతం. రు. 210_10_290_15_320_ఇబి_15_425. వయస్సు 18_35 ఏండ్లు.

viii. ఫీల్డ్ లేబరేటరీ, తేజ్‌పూర్.

(1) ఒక సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్. అర్హతలు: కొంత పరిశోధనానుభవంతో ఫిజియాలజీలో కనీసం ద్వితీయశ్రేణి ఎం. ఎస్‌సి. జీతం. రు 325_15_475_ఇబి_20_575. వయస్సు ; 18_30 ఏండ్లు.

ix. ఐ. ఎన్. ఫిజికల్ లేబరేటరీ, కొచిన్.

(1) ఒక అసిస్టెంట్ ఫొటోగ్రాఫర్. (షెడ్యూల్డు కులం అభ్యర్థికి రిజర్వ్ చేయబడినది.) అర్హతలు: ఫొటోగ్రాఫర్‌లో డిప్లొమాతో మెట్రిక్. ఫొటోగ్రాఫిక్ పనిలో 2 ఏండ్ల అనుభవం. జీతం. రు. 205_7_240_8_280_10_300. వయస్సు: 18_25 ఏండ్లు.

(2) 1 జూనియర్ గెజెటెడ్ అవరేటర్ అర్హతలు: మాధ్యమిక విద్యాస్థాయి కలిగివుండి గెజెటెడ్ మిషన్ అవరేషన్ తెలిసి వుండాలి. జీతం రు. 80_1_25_2_55_EB-3_110, వయస్సు : 18_25 సంవత్సరాల మధ్య.

x. ఫర్ డిఫెన్స్ ఫుడ్ రిసెర్చి లేబొరేటరీ, మైసూరు.

(1) 1 గ్లాస్ బ్లోవర్ (షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల అభ్యర్థికి రిజర్వు చేయబడినది) అర్హతలు: మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణుడై వుండి గ్లాస్ బ్లోయింగ్ టెక్నిక్‌లో నాలుగు సంవత్సరాల అనుభవం వుండాలి. జీతం రు. 205_7_240_8_280_10_300. వయస్సు : 18_25 సంవత్సరాలు.

xi ఫర్ డిఫెన్స్‌మెట లర్జికల్ రిసెర్చి లేబొరేటరీ, హైదరాబాద్.

(1) ఏడుగురు ఫోర్మన్‌లు (రెండు పోస్టులు షెడ్యూల్డ్ కులాలకు, ఒకటి షెడ్యూల్డ్ జాతుల అభ్యరులకు ప్రత్యేకించబడినవి.) అర్హతలు: అయిదు ఉద్యోగాలకు ; మెకానికల్ ఇంజనీరింగులో డిగ్రీ పొందివుండి ప్రముఖ వర్క్‌షాపులో కాని, ప్రభుత్వ ఫ్యాక్టరీలో కాని మెషిన్ షాప్/ మెయింటినెన్స్/ డిజైన్ లేదా మెల్టింగ్ పేటింగ్ అఫ్ మెటల్స్ లేదా మోల్డింగ్ లేదా ప్లాస్టిక్స్. వాంఛనీయం ; వర్క్‌షాప్ ఫొందరీ పనిలో స్కిల్డ్ లేదా సెమి-స్కిల్డు కార్మికులకు శిక్షణ గరపడానికి అర్హులై వుండాలి.

ఒక పోస్టు : మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పొందివుండి స్టోర్ కీపింగ్/ప్రొక్యూర్‌మెంట్ మరియు ఇన్‌వెంటరీ కంట్రోల్ మరియు అసెంబ్లీ మరియు టవర్ హాల్ అఫ్ పెస్టింగ్ ఎక్విప్‌మెంట్స్ మరియు ఇండస్ట్రియల్ పర్పేస్‌లలో రెండు సంవత్సరాల అనుభవం.

ఒక పోస్టు : సివిల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పొందివుండి ఎస్టిమేషన్/కన్‌స్ట్రక్షన్/షెడ్యూల్ వర్క్స్ డిజైన్, బిల్డింగ్‌ల మెయిన్‌టెనెన్స్‌తో రెండు సంవత్సరాల అనుభవం. వేతనం : రు. 450_25_575, వయస్సు : 18_35 సంవత్సరాలు.

(2) 6 అసిస్టెంట్ ఫోర్మన్ : (ఒక ఉద్యోగం షెడ్యూల్డు కులాల అభ్యర్థికి రిజర్వ్ చేయబడినది.) అర్హతలు : రెండు ఉద్యోగాలకు : మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ కలిగివుండి ఒక ఇండస్ట్రియల్/ప్రొడక్షన్/వర్క్‌షాప్/మెయిన్‌టెనెన్స్‌లో మెషిన్‌షాప్/ఫాబ్రికేషన్ అఫ్ మెషినరీ/జిగ్స్ అండ్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్‌లో తగిన అనుభవం.

మూడు పదవులకు : మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ కలిగి వుండి, వర్క్‌షాప్/ఫౌండరీలో మెటల్ మెల్టింగ్/పేటింగ్/వెల్డింగ్/రోలింగ్/లేదా హీట్ ట్రీట్‌మెంట్‌లో లాట్ పెస్టింగ్ అనుభవం తగినంత వుండాలి.

ఒక పదవికి : మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ వుండి, బిల్డ్ ప్రొక్యూర్‌మెంట్ అసెంబ్లీ మరియు ఇన్‌వెంటరీ కంట్రోల్ అఫ్ మెషినరీ మరియు ఎక్విప్‌మెంట్స్‌లో తగిన అనుభవం వుండాలి. వాంఛనీయం : ఇండస్ట్రియల్ స్కిల్డ్, సెమిస్కిల్డ్ కార్మికులకు శిక్షణ గరపడంలోను, కంట్రోల్‌లోను తగు అనుభవం వుండాలి. జీతం రు. 370_20_450_25_500. వయస్సు : 18_25 సంవత్సరాలు.

(3) 4 ఛార్జిమెన్ గ్రేడ్ II అర్హతలు : మెకానికల్ / ఎలక్ట్రికల్ / సివిల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ కలిగి వుండి మెషిన్‌షాప్/ఫౌండరీ/బూల్ రూమ్ అఫ్ ఎ గవర్నమెంట్ ఫ్యాక్టరీ/వర్క్‌షాప్ లేదా పరిశోధనా సంస్థలో అనుభవం లేదా మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొంది వుండి, వర్క్‌షాప్/మెషిన్‌షాప్/ఫౌండరీలో మూడు సంవత్సరాల అనుభవం. జీతం రు. 250_10_290_15_380. వయస్సు : 18_35 సంవత్సరాలు.

(4) 5 సీనియర్ లేబొరేటరీ సూపర్‌వైజర్స్ : (కొన్ని ఉద్యోగాలు షెడ్యూల్డు కులాల/షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు రిజర్వ్ చేయబడినవి) అర్హతలు : బి. ఎస్‌సి డిగ్రీ కలిగివుండి లేబొరేటరీ సూపర్‌విజన్ అరేంజ్‌మెంట్స్ మరియు ఎక్విప్‌మెంట్ లేబొరేటరీ మరియు డిస్ట్రిబ్యూషన్‌లో మూడు సంవత్సరాల అనుభవం.

వాంఛనీయం : రెండు ఉద్యోగాలకు: పరిశోధనచేసే శాస్త్రజ్ఞుల అవసరాలు మరియు పెద్ద పరిశోధన సంస్థలో మిస్‌లేనియస్ జనరల్ విధుల పూర్తిగా తెలిసి వుండాలి

ఒక ఉద్యోగానికి : యార్డు/సెక్యూరిటీ ఫైర్ ఫైటింగ్ మరియు పెద్ద లేబొరేటరీలలో సాధారణ ఏర్పాట్లలో అనుభవం.

ఒక ఉద్యోగానికి : లేబొరేటరీ/రిసెర్చి స్టోర్స్ ప్రొక్యూర్‌మెంట్/మెయిన్‌టెనెన్స్ హోల్డింగ్ మరియు స్టాక్ కంట్రోల్ మరియు బడ్జెట్‌లో అనుభవం.

ఒక ఉద్యోగానికి : టెక్ అర్మీ విస్ట్రేషన్ మరియు రిసెర్చి రిపోర్టుల ప్రివరేషన్‌లో అనుభవం. జీతం : 325_15_475_ఇ బి_20_575. వయస్సు : 18_35 సంవత్సరాలు.

(5) 2 గ్లాస్ బ్లోవర్స్ (షెడ్యూల్డు కులాల అభ్యర్థికి ఒక ఉద్యోగం రిజర్వు చేయబడినది)

అర్హతలు ; మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులయి వుండి గ్లాస్ బౌలింగ్ టెక్నిక్‌లో నాలుగు సంవత్సరాల అనుభవం వుండాలి.

వాంఛనీయం : అయిదు స్పిరల్, కాయిల్డు కండెన్సర్స్‌తో ఉన్నతమైన, క్లిష్టమైన లాబ్‌గ్లాస్ పరికరాలను తయారుచేయడంలో సామర్థ్యం మరియు ప్రామాణికమైన గ్రౌండ్ గ్లాస్ జాయింట్లను తయారుచేయడంలో సామర్థ్యం. జీతం : రు. 205_7_240_8_280_10_300. వయస్సు : 18_25 సంవత్సరాలు.

(6) 2 ఫొటోగ్రాఫర్ అసిస్టెంట్స్ (ఒక ఉద్యోగం షెడ్యూల్డు కులాల అభ్యర్థికి రిజర్వు చేయబడినది) అర్హతలు : మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణుడై వుండి, ఫొటోగ్రాఫీలో డిప్లొమా మరియు ఆ రంగంలో కనీసం రెండేళ్ళ అనుభవం కలిగి వుండాలి. జీతం : రు. 205_7_240_8_280_10_300. వయస్సు : 18_25 సంవత్సరాలు.

(7) 1 ఫొటోగ్రాఫర్ గ్రేడ్ II : అర్హతలు : మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణుడై వుండి, ఫొటోగ్రాఫర్‌గా రెండేళ్ళ అనుభవం వుండాలి. జీతం; రు. 110_3_131_4_143_ఇబి_4_155. వయస్సు 18_25 సంవత్సరాలు.

(8) 1 ఫొటోస్టాట్ అవరేటర్ : అర్హతలు : మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణుడై వుండి ఫొటోగ్రాఫర్‌గా రెండు సంవత్సరాల అనుభవం వుండాలి. జీతం రు. 110_3_131_4_143_ఇబి_4_155. వయస్సు : 18_25 సంవత్సరాలు.

(9) 2 టెలిఫోన్ అవరేటర్లు : (షెడ్యూల్డు జాతుల అభ్యర్థికి ఒకటి రిజర్వు చేయబడినది.)

అర్హతలు : మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణుడై వుండి స్విచ్‌బోర్డు, టెలిఫోన్స్ వర్కింగ్‌లో అనుభవం వుండాలి.

వాంఛనీయం : ప్రభుత్వ సంస్థలలోగాని, పేరుపొందిన పెద్ద కంపెనీలలోగాని రిసెప్షనిస్టు అనుభవం. జీతం : రు. 110_3_131_4_155_4_175_5_180. వయస్సు : 18_25 సంవత్సరాలు.

(10) 1 డ్రాఫ్స్‌మన్ గ్రేడ్ I (షెడ్యూల్డు జాతుల అభ్యర్థికి రిజర్వు చేయబడినది.) అర్హతలు ; మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిగ్రీ కలిగివుండి డ్రాఫ్స్‌మన్‌షిప్‌లో మూడేళ్ళ అనుభవం లేదా మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/డ్రాఫ్స్‌మన్‌షిప్‌లో డిప్లొమాలో అయిదేళ్ళ అనుభవం. జీతం : రు. 335_15_425. వయస్సు : 18_35 సంవత్సరాలు.

(11) 2 డ్రాఫ్స్‌మెన్ గ్రేడ్ II (ఒక ఉద్యోగం షెడ్యూల్డు కులాల అభ్యర్థికి రిజర్వు చేయబడినది.) అర్హతలు : మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీతో డ్రాఫ్స్‌మన్‌షిప్‌లో ఒక ఏడాది అనుభవం లేదా మెకానికల్ ఇంజనీరింగ్/డ్రాఫ్స్‌మన్‌షిప్‌లో డిప్లొమాతో రెండేళ్ళ అనుభవం. జీతం : రు. 205_7_240_8_280. వయస్సు : 18_35 సంవత్సరాలు.

(12) 1 డ్రాఫ్స్‌మన్‌గ్రేడ్ III. అర్హతలు : మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీతో డ్రాఫ్స్‌మన్‌షిప్‌లో కొంత అనుభవం లేదా మెకానికల్ ఇంజనీరింగ్/డ్రాఫ్స్‌మన్‌షిప్‌లో డిప్లొమాతో డ్రాఫ్స్‌మన్‌షిప్‌లో ఒక ఏడాది అనుభవం. జీతం : రు. 150_5_175_6_205_ఇబి_7_240. వయస్సు 18_35 సంవత్సరాలు.

(13) 7 జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్స్ గ్రేడ్ I (రెండు ఉద్యోగాలు షెడ్యూల్డు కులాలకు, ఒక ఉద్యోగం షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి.) అర్హతలు : కెమిస్ట్రీ/ఫిజిక్స్(x-రేస్పెక్ట్రాస్కోపీ)/టెక్నికల్ అర్మీ విస్ట్రేషన్‌లో ఎం.ఎస్‌సి.డిగ్రీ.

రెండు పదవులకోసం : శాస్త్రీయ విజ్ఞాన సమాచార సేకరణ, సంకలనం, మరియు సాంకేతిక విషయాలపై రచనలుచేయు అనుభవంతో లైబ్రరీ సైన్సులో డిప్లొమాతో బి. ఎస్‌సి.

వాంఛనీయం : ఇంగ్లీషు గాక విదేశీ భాషాపరిజ్ఞానం, రష్యన్, జర్మన్, ఫ్రెంచి. వేతనం రు. 210_10_290_15_320_ఇబి_15_425. వయస్సు : 18_35 సంవత్సరాలు.

(14) 10 జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు గ్రేడ్ ii. (రెండు పదవులు షెడ్యూల్డు కులాలకు మరియు ఒకటి షెడ్యూల్డు తెగల అభ్యర్థికి రిజర్వు చేయబడినవి) అర్హతలు : ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణిత శాస్త్రం (ప్రథమ లేక ద్వితీయ శ్రేణి అభిలషణీయం) బి. ఎస్‌సి. వేతనం : రు. 150_5_160_8_240_ఇబి_8_280_10_300. వయస్సు 18_35 సంవత్సరాలు.

(15) నాలుగు సూపర్‌వైజర్లు టెక్నికల్ గ్రేడ్ iii. (రెండు పదవులు షెడ్యూల్డు కులం మరియు ఒకటి షెడ్యూల్డు తెగ అభ్యర్థికి రిజర్వు చేయబడినవి) అర్హతలు: ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణిత శాస్త్రంతో సైన్సులో డిగ్రీ. లేదా రిసెర్చి/అనలిటికల్ లేబొరేటరీలో కొంత అనుభవంతో మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా. వేతనం : రు. 150_5_175_6_205_ఇబి_7_240. వయస్సు 18_35 సంవత్సరాలు.

(16) 1 కమ్యూనియర్ ఆర్టిస్ట్ : ఆమోదింపబడిన సంస్థ/ప్రభుత్వ శాఖ/లేబొరేటరీలో అర్హిస్టుగా అయిదు సంవత్సరాల అనుభవంతో జె. జె. స్కూల్ అఫ్ ఆర్టు డిప్లొమా లేదా దానికి సమానమైనది. వేతనం రు. 335_15_425, వయస్సు 18_35 సంవత్సరాలు.

(17) 3 సివిలియన్ స్టోర్ కీపర్స్ గ్రేడ్ III (ఒకటి షెడ్యూల్డు కులం అభ్యర్థికి రిజర్వు చేయబడినది) అర్హతలు : స్టోర్స్ పర్చేజ్ లో/ప్రొక్యూర్‌మెంట్, ఇండెంటింగ్/అకౌంటింగ్ మరియు బడ్జెటింగ్‌లో రెండు సంవత్సరాల అనుభవంతో డిగ్రీ. వాంఛనీయం: ఎడేళ్ల నుంచి, మరియు సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్‌లో అనుభవం. వేతనం రు. 200_8_280_10_300, వయస్సు 18_25 సంవత్సరాలు.

(18) 6 సైనోగ్రావర్లు (షెడ్యూల్డు కులం అభ్యర్థులకు రెండు పదవులు రిజర్వు చేయబడినవి) అర్హతలు ; షార్ట్‌హాండ్‌లో 100 మాటలు, టైపింగ్‌లో 40 మాటల వేగంతో మెట్రిక్. వేతనం రు. 130_5_160_8_200_ఇబి_8_258_ఇబి_8_280_10_300, వయస్సు 18_25 సంవత్సరాలు.

(19) 4 ప్రెసిషన్ మెకానిక్స్ (ఒక పదవి షెడ్యూల్డు కులం అభ్యర్థికి రిజర్వు చేయబడింది) అర్హతలు: విశ్వవిద్యాలయం లేదా పరిశోధన సంస్థ ఇంజనీరింగ్ లేబొరేటరీలో కనీసం మూడు సంవత్సరాల అనుభవంతో ప్రెసిషన్, మెకానికల్ మరియు ఎలెక్ట్రికల్ పరికరాలను సమకూర్చడం, మరియు మరమత్తు చేయడంలో మూడు సంవత్సరాల అనుభవంతో మెట్రిక్యులేట్, బ్లూప్రింట్లు చదవగలిగి, అర్థం చేసుకొనగలిగి వుండాలి. మిల్లింగ్ యంత్రం, లేత్, పేసింగ్ యంత్రంపై పనిచేయు అనుభవం మరియు ఎలక్ట్రికల్ మరియు సైంటిఫిక్ స్టోర్స్‌తో పరిచయం ఉదనపు అర్హతగా పరిగణింపబడుతుంది. వేతనం రు. 205_7_240_8_280 వయస్సు 18_35 సంవత్సరాలు.

(20) 5 ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ (ఒక పదవి షెడ్యూల్డు తెగ అభ్యర్థికి రిజర్వు చేయబడింది) అర్హతలు : మెకానికల్/ఎలక్ట్రికల్ పరికరాలు/పెస్టింగ్ యంత్రాలు, అసెంబ్లింగ్/మరమత్తు, కాలిబ్రేటింగ్‌లో రెండు సంవత్సరాల అనుభవంతో ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీలో డిప్లొమా లేదా ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీలో సర్టిఫికెట్‌తో మెట్రిక్. లేత్/పేసింగ్ యంత్రాలపై పనిచేయడంలో నిపుణుడు, అనుభవం మరియు మెటరింగ్ పరికరాలు, గేజ్‌ల వినియోగంలో అనుభవం, బ్లూప్రింట్లు చదవడం, అర్థం చేసుకోగలిగి వుండాలి. వేతనం రు. 150_5_175_6_205_7_240, వయస్సు 18_35 సంవత్సరాలు.

(21) రెండు ప్రెసిషన్ గ్రైండర్స్ : అర్హతలు: పర్చేసావోలోగాని, పేరుగల ఫర్మ్‌లోగాని రెండు సంవత్సరాల అనుభవంతో ఐ టి ఐ బ్రేడ్ సర్టిఫికేట్. వేతనం : రు. 110_3_131_4_143_ఇబి_4_155, వయస్సు 18_35 సంవత్సరాలు.

xii. అర్మమెంట్ టెక్నాలజీ సంస్థ, డపొడి, పూనా కోసం

మూడు లేబొరేటరీ అసిస్టెంట్లు : (ఒకటి షెడ్యూల్డు కులాలు/తెగల అభ్యర్థికి రిజర్వు చేయబడినది) అర్హతలు : ఒక పదవికి-ఫిజిక్స్‌తో సైన్స్ డిగ్రీ. లేబొరేటరీ పనిలో దాదాపు సంవత్సరం అనుభవం. ఒక పదవికి- ఎలక్ట్రానిక్ సర్క్యూట్ల పరిజ్ఞానంతో-ఎలక్ట్రో-టెక్నాలజీలో గుర్తించబడిన డిప్లొమా లేక డిగ్రీ. ఒక పదవికి - మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా. వేతనం రు. 150_5_160_8_240_ఇబి_8_280_10_300. వయస్సు 18_35 సంవత్సరాలు.

1965 జనవరి 20 వ తేదీ నాటికి అందుకు సంబంధించిన యూనిట్‌కు అదే విధంగా ఈ దిగువ పేర్కొన్న చిరునామాకు దరఖాస్తులను (1) పేరు మరియు చిరునామా (2) ఏ పదవికి దరఖాస్తు చేసినా (3) పుట్టిన తేదీ, స్థలం (4) నేషనాలిటీ (5) ఏదైనా పదవిలో వుంటే ఆ విషయం/పదవిలో వున్నప్పటి వివరాలు, యజమానుల పేర్లు, పదవి కాలం, మరియు వేతనం, అలవెన్సు, తెలియజేస్తూ (6) శిక్షణ మరియు అనుభవం (7) విద్యార్హతలు (8) షెడ్యూల్డు కులాలు/తెగలకు చెందివున్నారా! వుంటే సెర్టిఫికెట్స్, సర్టిఫికెట్లు జతపరచి, పై వివరాలను తెలియజేస్తూ పంపాలి. కవరుపైన దరఖాస్తు చేసిన పదవిని గురించి స్పష్టంగా వ్రాయాలి. ఇంతకు పూర్వం సర్వీసులో వున్నవారు ప్రోపర్ చానల్ ద్వారా పంపాలి. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి వారు పంపిన అభ్యర్థులకు ప్రాధాన్యం.

(1) ది డైరెక్టరు, డిఫెన్స్ లేబొరేటరీ, జోధ్‌పూర్. (డిఫెన్స్ లేబొరేటరీ, జోధ్‌పూర్‌లో ఖాళీలకు) (2) ది డైరెక్టరు, సోలిడ్ స్టేట్ ఫిజిక్స్ లేబొరేటరీ, ఢిల్లీ, (సోలిడ్ స్టేట్ ఫిజిక్స్ లేబొరేటరీ, ఢిల్లీలో ఖాళీలకు) (3) ది కమాండెంట్, ఫైర్ సర్వీసు రిసెర్చి డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్, ఢిల్లీ కంటోన్మెంట్, (ఫైర్ సర్వీసు రిసెర్చి డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్, ఢిల్లీ కంటోన్మెంట్‌లో ఖాళీలకు) (4) ది డైరెక్టరు, రిసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఇంజనీర్స్) పిఒ, పూనా (రిసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఇంజనీర్స్) పిఒ,పూనాలో ఖాళీలకు) (5) ది డైరెక్టరు, ఇన్‌స్ట్రుమెంట్స్ రిసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, రాయ్‌పూర్, దెహ్రాడూన్ (ఇన్‌స్ట్రుమెంట్ రిసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, దెహ్రాడూన్‌లో ఖాళీలకు) (6) ది డైరెక్టరు, డిఫెన్స్ రిసెర్చ్ లేబొరేటరీ (మెటీరియల్స్) కాన్పూర్ (డిఫెన్స్ రిసెర్చ్ లేబొరేటరీ (మెటీరియల్స్) కాన్పూర్, డిటాచ్‌మెంట్ డిఫెన్స్ రిసెర్చి లేబొరేటరీ (మెటీరియల్స్) గ్వాలియర్. మరియు ఫీల్డు లేబొరేటరీ, తేజ్‌పూర్) (7) ది ఆఫీసర్ ఇన్-ఛార్జి, ఇండియన్ నావల్ ఫిజికల్ లేబొరేటరీ, కొచ్చిన్-4 (ఇండియన్ నావల్ ఫిజికల్ లేబొరేటరీ, కొచ్చిన్-4 లో ఖాళీలకు) (8) ది ఆఫీసర్ ఇన్-ఛార్జి డిఫెన్స్ ఫుడ్ రిసెర్చి లేబొరేటరీ, మైసూరు-1 (డిఫెన్స్ ఫుడ్ రిసెర్చి లేబొరేటరీ మైసూరు-1 లో ఖాళీలకు) (9) ది డైరెక్టరు, డిఫెన్స్ మెటలర్జికల్ రిసెర్చి లేబొరేటరీ, హైదరాబాద్ (డిఫెన్స్ మెటలర్జికల్ రిసెర్చి లేబరేటరీ, హైదరాబాద్‌లో ఖాళీలకు) (10) ఏ డీన్, ఇన్‌స్టిట్యూట్ అఫ్ అర్మమెంట్ టెక్నాలజీ, డపొడి, పూనా (అర్మమెంట్ టెక్నాలజీ సంస్థ డపొడి, పూనాలో ఖాళీలకు).

1 (3), iii (1) అండ్ (2), iv (1), ix (2), xi (17) (18) (19) (20) (21) లలో నూటించబడిన పదవులకు మినహా మిగిలిన పదవులకు ఇంటర్వ్యూలకు పిలవబడిన అభ్యర్థులకు దరఖాస్తులో చూపబడిన స్థలం నుంచి ఇంటర్వ్యూ స్

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి వినియోగంపట్ల ఏకాభిప్రాయం

— కాంగ్రెస్ ఎం. పి. లకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24—

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలన్న నిర్ణయానికి ఇండియా కట్టుబడివున్నదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ పార్లమెంటు కాంగ్రెసు సభ్యుల సమావేశంలో చెబుతూ, ఈ అంశంపట్ల సభ్యులందరు ఏకాభిప్రాయంతో వ్యవహరించాలని కోరారు.

మనం అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తే ఇంతకుముందు మనం చేసిన ప్రకటనలన్నీ వమ్ముకాగలవని, అంతేగాక ఇతర దేశాలుకూడా యాటంబాంబుల ఉత్పత్తిని ప్రారంభించ వచ్చునని ఆయన అన్నారు.

యాటంబాంబుల నిర్మాణానకు మనం కృషి చేయడం అవసరమని ఆయన తెలుపుతూ, అణ్వాయుధాల వ్యాప్తి నిరోధానికి ఎట్టిపరిస్థితుల్లోనూ అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు పరిశీలించాలన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సర్వసభ్య సమావేశంలో ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలను గురించి ప్రస్తావించారు.

కాశ్మీర్‌ను గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఆ రాష్ట్రానికి రాజ్యాంగంలోని 356, 357 నిబంధనలను వర్తింపజేయాలని రాష్ట్రపతి నిర్ణయించడం మన ఆంతరంగిక విషయమన్నారు.

ఈ విషయంలో పాకిస్తాన్ విరవనమనుమనం లక్ష్యపెట్టనవసరం లేదన్నారు.

కాశ్మీర్ నుంచి లోకసభకు సరాసరి ఎన్నికలు జరగాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగీకరించినట్టు ప్రధాని వివరించారు.

ఆహార పరిస్థితిని గురించి శ్రీ శాస్త్రి వివరం చేస్తూ, కొన్ని రాష్ట్రాలలో ఇంకా చిక్కులు ఎదురవు తున్నవన్నారు.

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో పరిస్థితి బాగానే వున్నదని, గుజరాత్, ఉత్తర ప్రదేశ్‌లోను మహారాష్ట్ర, రాజస్థాన్ మధ్య ప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలలోను పరిస్థితి కొంత క్లిష్టంగా వున్నదని ఆయన చెప్పారు.

కేంద్రం విల్వాలకు 20 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించడానికి మద్రాసు, ఆంధ్ర ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు సమ్మతించినవని ఆయన చెప్పారు.

వీటితో కొంతవరకు విల్వాలు పెంచుకొన వచ్చు నన్నారు.

వచ్చే రబీసంట కాలంలోగా గోదాము మండలాలను గురించి నిర్ణయం జరగ గలదని ఆయన అన్నారు

గుజరాత్, మహారాష్ట్రాలలో చిక్కు పరిస్థితిని తొలగించడానికి కేంద్రం కోర్పడగలదని కూడా ఆయన అన్నారు.

కొన్ని ప్రశ్నలకు ప్రధాన మంత్రి సమాధానమిస్తూ రాంలీలో యిటీవల జరిగిన కాంగ్రెస్ సాయకుల సమావేశం కేవలం వివిధ రాష్ట్రాలలో కూడిన మాండలిక సమావేశమేనన్నారు.

ఢిల్లీలో యిటీవల జరిగిన ప్రజాస్వామిక సదస్సును గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, చాలా మంది పార్లమెంటు సభ్యులకు దీనితో సంబంధం వున్నదని అందులో తప్పు లేదని చెప్పారు.

అంతకుముందు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ప్రాముఖ్యాన్ని గురించి శ్రీ దేబర్ ప్రసంగించారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమలకు విశేష ప్రాధాన్యం వున్నమాట నిజమేనని ప్రధాని అంగీకరించారు.

ఖాదీకి పబ్లిక్ యివ్వడాన్ని గురించి కొందరు సభ్యులు చేసిన విమర్శలకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ దేబర్ పేర్కొనట్టు పెద్ద పరిశ్రమలకుకూడా పబ్లిక్ రూపంలో సబ్సిడీ యివ్వబడుతున్న దన్నారు.

లోకసభ నుంచి మరి ఇద్దరు సోషలిస్టు సభ్యులబహిష్కరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24— సభా కార్యక్రమాలకు తరచుగా అంతరాయం కలిగిస్తున్నందుకు మరి ఇద్దరు ఎస్. ఎస్. పి. సభ్యులను లోకసభ స్పీకర్ సభ నుంచి బహిష్కరించారు. ఈ సభ్యులు శ్రీయుతులు రామ్ సేవక్ యాదవ్, మధులిమాయెలు. గత సోమవారం నుంచి సభనుంచి బహిష్కరించ బడిన సభ్యులసంఖ్య అయిదు వరకు చేరింది. సోమవారంనాడు డాక్టర్ రామమనోహర్ లోహియాను బహిష్కరించారు.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తి కాగానే ప్రకటన చేయవలసిందిగా స్పీకర్ ప్రధాన మంత్రిని కోరిన సందర్భంలో కొంత గందరగోళం తలయెత్తింది.

ప్రధాన మంత్రి చేసే ప్రకటన, డాక్టర్ లోహియా అభిశంసన తీర్మానంలోని అంశాలకు సంబంధించినట్టిదైతే, డాక్టర్ లోహియా సభకు హాజరవడానికి వీలుగా ఆయనపై నిర్బంధించిన బహిష్కరణ ఉత్తర్వును ఉపసంహరించుకొనాలని, లేనివక్షంలో ప్రధాన మంత్రి ప్రకటనను వచ్చే సమావేశానికి వాయిదా వేయాలని శ్రీ యాదవ్ కోరారు. ఇదే సమయంలో పలువురు సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించినప్పుడు గందరగోళం చెలరేగింది. శ్రీ యాదవ్ తాను చేసిన సూచనలలో ఏదో ఒకదానిని అంగీకరించాలని పట్టుబట్టారు.

చైనా విషయంలో భారత ప్రభుత్వం వైఖరిని వివరిస్తూ ప్రధాన మంత్రి ప్రకటన చేసిన సందర్భంలో కూడా ఇట్టి పంపటనే తలయెత్తింది.

ప్రధాని శ్రీ శాస్త్రి చేసిన ప్రకటన పట్ల తాను సంతృప్తిచెందలేదని, తాను వేసిన ప్రశ్నలకు మరింత స్పష్టంగా సమాధానాలు చెప్పాలని శ్రీ మధులిమాయే కోరారు.

స్పీకర్ ఒక ప్రక్కనుంచి ఆ దేశిస్తున్నప్పటికి వినకుండా శ్రీ లిమాయే తన వాదంపై పట్టుబట్టారు.

పై రెండు సందర్భాలలోను ఇద్దరు సభ్యులను సభనుంచి బహిష్కరిస్తూ స్పీకర్ ఉత్తర్వుచేశారు.

భూటాన్‌రాజు కలకత్తా పర్యటన

గాంగ్‌టక్, డిసెంబర్ 25—భూటాన్ రాజు శ్రీ ప్రక్‌గ్యాల్సా ఉగ్యేదోర్జీ వాంచుక్ జనవరిలో గోపాల్‌పూర్ వెడుతూ ఇక్కడ కొద్దిరోజులు గడపనలరని తెలియవచ్చింది. ఇండియా ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకోడానికై భూటాన్‌రాజు శ్రీ వాంచుక్ గోపాల్‌పూర్ వస్తున్నారు.

రాజు పర్యటన దృష్ట్యా, సిక్కిం, భూటాన్‌లలో ఇండియా ప్రభుత్వ రాజకీయ వ్యవహారాల అధికారి శ్రీ అవతార్‌సింగ్ తన పాదో పర్యటన రద్దు చేసుకొన్నారు. శ్రీ అవతార్‌సింగ్, భూటాన్‌రాజును కలకత్తాలో కలుసుకొంటారు.

కేరళ గవర్నర్‌కు రెండవ సలహా దారు నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 — లోహాలు, ఖనిజాల సంస్థ చైర్మన్ శ్రీ గోవింద నారాయణ్‌ను కేరళ గవర్నర్‌కు సలహా దారునిగా నియమించారు.

విశాఖపట్నం, డిసెంబర్ 25 — విశాఖ హిందీ కుటీర్‌లో జిల్లా సర్వోదయ ప్రతినిధి శ్రీ హీరాలాల్ జైన్ అధ్యక్షతన ఇటీవల హిందీ ప్రచారకులు శ్రీ లక్కరాజు వెంకటేశ్వరరావుకు వీడ్కోలు సమావేశం జరిగింది. సభాధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు గారిని ఉచితరీతిని సత్కరించి, వారు సర్వోదయ సమాజానికి చేసిన సేవను శ్లాఘించారు.

బొంబాయిలో కమ్యూనిస్టుపార్టీ మహాసభ

జాతీయసమితికి 96 మంది సభ్యుల ఎన్నిక

బొంబాయి, డిసెంబర్ 24—భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాదవర్గం) సప్తమ మహాసభ జరిగిన సందర్భంలో 101 మందికి సభ్యత్వంగల పార్టీ జాతీయసమితిలో విన్న 96 మంది సభ్యులు ఎన్నికైనారు.

మూడు స్థానాలను త్రిపురకు రిజర్వు చేశారు. ఒక స్థానాన్ని జమ్మూ-కాశ్మీర్‌కు, మరొక స్థానాన్ని ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పనిచేసే వారికి కేటాయించారు. ఈ స్థానాలను తర్వాత భర్తీచేస్తారు.

జాతీయసమితిలో సభ్యులుగా ఎన్నికైన వారిలో కొన్నిపేర్లు ఈ క్రింద పేర్కొనబడినవి.

వీరు శ్రీయుతులు ఎస్. ఎ. డాంగే, చంద్ర రాజేశ్వరరావు, జి. అధికారి, జడ్. ఎ. అహమ్మద్, భూపేష్‌గుప్తా, పి. సి. జోషి, ఎమ్. ఎస్. గోవిందన్‌నాయర్, యోగేంద్ర శర్మ, రమేశ్ చంద్ర, హిరేన్ ముఖర్జీ, సతీష్ లూంబా, ఎన్. రాజశేఖరరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, రాజబహదూర్‌గౌడ్, జి. ఎల్లమందారెడ్డి, ముద్దుమొహియుద్దీన్, పి. జి. టి. రావు, ఎమ్. వరూకి, వై. డి. శర్మ, బి. వి. కక్కిళ్ళయ్య, ఎమ్. ఎస్. కృష్ణన్, పి. అచ్యుత మీనన్, కె. దామోదరన్, పి. జనార్దనన్, పి. టి. బొన్నూస్, పి. బాలచంద్ర మీనన్, ఎస్. జి. సర్దేశాయిలు.

ఇంకా ఈ క్రింది వారుకూడా సభ్యులుగా ఎన్నికైనారు :

శ్రీయుతులు బాబా పాటిల్, ఎస్. జి. సర్దార్, వి. డి. దేశపాండే, సోహన్ సింగ్ జోష్, తేజాసింగ్ స్వతంత్ర, హెచ్. కె. వ్యాస్, ఎస్. కె. కృష్ణన్, పార్వతీకృష్ణన్, కె. టి. కె. తంగమణి, ఎమ్ కల్యాణ సుందరం, పి. మాణిక్యన్, వి. సుబ్బయ్య, మోహన కుమార మంగళం, నర్సింపాండే, దున్నుమ్ సతీన్, భార్గవదేరాయ్, భవానీసేన్, ఇంద్రజిత్‌గుప్తా, సోమనాథ్ లాహిరి, రేణు చక్రవర్తి, రజేశ్‌సేన్‌లు.

పార్లమెంట్ వచ్చే సమావేశంలో బోనస్ బిల్లు ప్రతిపాదన

హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 25—కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ మాట్లాడుతూ, కార్మికులకు, యజమానులకు అమోదయోగ్యం కాగల పథకాన్ని రూపొందించే దృష్టితో కార్మిక స్థాయీ సంఘం తాజాకు ఉపసంఘంవారు ప్రస్తుతం బోనస్ బిల్లును పరిశీలిస్తున్నారని చెప్పారు.

ఢిల్లీనుంచి నేడు ఇక్కడికి వచ్చిన మంత్రి శ్రీ సంజీవయ్య పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పార్లమెంట్ వచ్చే సమావేశంలో బిల్లు చర్చకు రాగల దన్నారు.

పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సౌకర్యార్థం చౌక ధాన్యం డిపోల ఏర్పాటును నిర్బంధంచేసే బిల్లునుకూడా వచ్చే సమావేశంలోనే ప్రతిపాదించవచ్చునని ఆయన సూచించారు.

డిసెంబర్ 27 వ తేదీ నుంచి ఇక్కడ అయిదు రోజులపాటు జరగనున్న భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభలో శ్రీ సంజీవయ్య పాల్గొంటారు. ఆయన జనవరి ఒకటవ తేదీన తిరిగి ఢిల్లీ వెడతారు.

లావోస్‌లోకి తైవాన్, ఫిలిప్పీన్స్ సేనల ప్రవేశం

పాథెట్‌లావో రేడియో వెల్లడి

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 26—అతి వాదుల ఆధీనంలో వున్న ప్రాంతాలపై దాడి చేయడానికి ఫిలిప్పీన్స్, కొమిన్‌టాంగ్ చైనా దళాలు లావోస్‌లోకి వస్తున్నట్టు పాథెట్‌లావో రేడియో ఒక్క రాత్రి ప్రకటించింది.

థాయిలాండ్‌కు చెందిన రెండు పటాలాలు నలుగురు అమెరికన్ అధికారుల నాయకత్వం క్రింద లావోస్‌లో నిమువాంగ్‌సూయి ప్రాంతానికి తరలించబడినవని, ఫిలిప్పీన్స్, కొమిన్‌టాంగ్ చైనా దేశాలు థాయిలాండ్ సరిహద్దులలో వున్న హోసాయి ప్రాంతంలో కలవని ఆ రేడియో పేర్కొన్నది.

ఇదే సమయంలో అమెరికా సామ్రాజ్యవాదులు, వారి ఏజెంట్ల సైనికులకు విమానాల ద్వారా ఆయుధ సామగ్రిని అందజేస్తున్నదని కూడా ఆ రేడియో పేర్కొన్నది.

బర్మా ప్రభుత్వ తటస్థ విధానం: పత్రికలకు సూచన

రంగూన్, డిసెంబర్ 26—విదేశాంగ వ్యవహారాలలో తటస్థ వైఖరిని అవలంబించాలన్న బర్మా ప్రభుత్వ విధానాన్ని పాటించవలసిందిగా బర్మా ప్రభుత్వం నిన్న దేశంలోని ముద్రాపత్రికలను, ప్రచురణ కర్తలనుకోరింది. వార్త పత్రికలకు, తదితర పత్రికలకు సంబంధించిన రెండు వందలమంది ముద్రాపత్రికలు ఈ సమావేశానికి హాజరైనారు.



పశ్చిమ బెర్లిన్‌లో క్రిస్‌మస్ సందర్భంలో "బ్రాండెన్‌బర్గ్ గేట్" వద్ద రోడ్డును కన్నుల పండువగా అలంకరించిన దృశ్యం

"కాంగో వ్యవహారాలలో ఇతరుల జోక్యం తగదు"

భద్రతాసంఘంలో తీర్మానం ప్రతిపాదన

యుద్ధ విరమణ సాధనకు ఉథాంట్, ఆఫ్రికన్ రాజ్యాలు కృషిచేయాలని సూచన

న్యూయార్క్, డిసెంబర్ 25—

కాంగోలో యుద్ధ విరమణను సాధించడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, ఆఫ్రికన్ రాజ్యాల సమైక్యసాధన సంస్థలు కలసి కృషిచేయాలని కోరుతూ భద్రతాసంఘంలోని ఆఫ్రికన్ దేశాల ప్రతినిధులు నిన్న ఒక తీర్మానం ప్రతిపాదించారు.

కాంగో అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసికొనరాదని అన్ని దేశాలను భద్రతా సంఘం కోరాలని కూడా వారు సూచించారు.

అమెరికా-బెల్జియన్ సేనలు నవంబర్ 24 వ తేదీన స్టాన్లీవిల్‌లో ప్రవేశించడానికి ముందు తిరుగుబాటుదారులు 65 మంది శ్వేతజాతీయులకు హత్యచేశారని అమెరికన్ ప్రతినిధి అడ్లాయి స్టీవెన్‌సన్ ఆరోపణలు చేసిన తర్వాత ఆఫ్రికన్ రాజ్యాలు పై తీర్మానాన్ని ప్రతిపాదించాయి. నిన్న జరిగిన ఈ సమావేశంలో స్టాన్లీవిల్‌లో అమెరికా, బెల్జియన్‌లు దురాక్రమణ జరిపినవని రష్యా తిరిగి ఆరోపించింది. ఆఫ్రికన్ రాజ్యాల ముసాయిదాలో స్టాన్లీవిల్ అల్లరులను గురించి ప్రస్తావించలేదు.

కాంగో ప్రజాస్వామ్య రిపబ్లిక్ ప్రభుత్వానికి ఆఫ్రికన్ రాజ్యాల సమైక్యసాధన సంస్థ కోర్పడే విధంగాను, కాంగోలోని రాజకీయ వర్గాలమధ్య సామరస్యం సాధించేటట్టుగా భద్రతాసంఘం ప్రోత్సహించాలని ఆఫ్రికన్ రాజ్యాలు తమ ముసాయిదా తీర్మానంలో భద్రతాసంఘాన్ని అభ్యర్థించారు.

కాంగోలో నానాటికి క్షీణిస్తున్న పరిస్థితి పట్ల ఆతీర్మానంలో ఆందోళన వెలిబుచ్చి, ఇటీవల జరిగిన సంఘర్షణలను భద్రతా సంఘం గర్హించాలని సూచించారు. అయితే ఇటీవల జరిగిన సంఘటనలను గురించి వారు ప్రత్యేకంగా పేర్కొనలేదు.

సెప్టెంబర్ 10వ తేదీన ఆఫ్రికన్ రాజ్యాల సమైక్యసాధన సంఘం చేసిన తీర్మానానికి అనుగుణంగా కాంగోనుంచి కిరాయి సైనికులు వెంటనే ఉపసంహరించుకొనాలని ఆ ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నారు.

బలపరిస్తూ, మొరాకోలు సంయుక్తంగా ప్రతిపాదించిన ఈ ముసాయిదాలో కాశ కడచిన వారాలలో కాంగో సమస్యపై భద్రతా సంఘంలో జరిగిన చర్చలో కొన్ని దేశాలు ఉపయోగించి వచనాలం కంటే చాలా వరకంగా వున్నదని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు. ఈ తీర్మానంవల్ల అమెరికా వైఖరి లోగడ దాని వైఖరితో పోల్చితే కొంచెం సుముఖంగా వున్నట్టు కనవస్తున్నది. ప్రస్తుత పరిస్థితులలో ఇది ఉత్తమమైన తీర్మానమని అమెరికన్ వర్గాలవారు వ్యాఖ్యానించారు.

లియోపాల్డ్‌విల్‌పై తిరుగుబాటుదారుల దాడి సంభవమా ?

కిన్షాసా సందుగనాడు లియోపాల్డ్‌విల్‌పై తిరుగుబాటు దారులు దాడి చేయగలరని వదంతులు వ్యాపించిన దృష్ట్యా దాన్ని ఎదుర్కొనడానికి నిద్దంగా వుండవలసిందిగా కాంగో ప్రభుత్వం తన సైనికులను హెచ్చరించింది.

ఎట్టి దాడినైనా ఎదుర్కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ప్రధాని శోంబే నిన్న ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

శేలికపాటి మరణపాకులు, ఆటోమాటిక్ రైఫిల్స్ చేబూనిన సైనికులు పోస్టుఆఫీస్, తదితర ప్రభుత్వ భవనాలను కాపలాకాస్తున్నారు. యూరోపియన్‌లు నివసిస్తున్న ప్రాంతాలలో ట్రక్కులలో సైనికులు గస్తీ తిరుగుతున్నారు. తిరుగుబాటుదారుల రేడియో నిన్న లియోపాల్డ్‌విల్‌పై 25 వ తేదీ ఉదయం 9.00 గంటలకు దాడి చేయగలదని ప్రసారం చేసిన దృష్ట్యా ఈ ఏర్పాట్లు జరిగాయి. తమ దాడికి లియోపాల్డ్‌విల్ నగరంలో అధిక సంఖ్యాకులు బలపరచగలరని కూడా ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 24— కంపెనీల చట్టం సవరణ బిల్లును పార్లమెంటు సంయుక్త పరిశీలక సంఘానికి నివేదించాలన్న అధికార తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత రాజ్యసభ నేడు నిరవధికంగా వాయిదా పడింది.

కొలతలు, తూనికల ప్రమాణాల చట్టం సవరణ బిల్లును కూడా రాజ్యసభ ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని, బిల్లును లోకసభ ఇదివరకే ఆమోదించింది.

కంపెనీల చట్టం సవరణబిల్లుపై జరిగిన చర్చకు అర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ భగత్ సమాధానమిస్తూ అక్రమంగా వ్యవహరించినట్టు ఆరోపణలు వచ్చిన కొన్ని కంపెనీల నిర్వహణ తీరుపై దర్యాప్తు జరుగుతున్నదన్నారు.

అయితే దర్యాప్తు పూర్తికాక ముందు ఆ కంపెనీల పేర్లను వెల్లడించడం సంచితకాదని ఆయన చెప్పారు.

ఇలా ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్న వాటిలో కొన్ని పెద్ద కంపెనీలు కూడా వున్నవని, ఎక్కడ పొరపాట్లు జరిగినవో తెలుసుకొని తగుచర్యలు గైకొనగలనని ఆయనహామీ యిచ్చారు.

ఏకంపెనీలోనైనా డైరెక్టర్ల అక్రమ ప్రవర్తన వల్ల ఆ కంపెనీ ఆస్తిపాస్తులకు నష్టం వంటివస్తే ఆ సొమ్మును తిరిగి రాబట్టడానికి ప్రస్తుత చట్టంలోనే తగిన అధికారమున్నదని భగత్ వివరించారు.

సాహుజైన్ కంపెనీ వ్యవహారాలు

దర్యాప్తుకై నియమించబడిన ఉద్యోగి అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24— సాహూజైన్‌కు చెందిన కొన్ని కంపెనీల వ్యవహారాలపై దర్యాప్తు జరపడానికి నియమించబడిన ఇన్‌స్పెక్టర్ తన కార్యక్రమాన్ని విరమించారని కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎం. అర్. భగత్ నేడు లోకసభలో చెప్పారు.

ఈ ఇన్‌స్పెక్టర్‌ను అరెస్టు చేశారా అని, అరెస్టు చేసిన పక్షంలో ఆయనపై చేసిన అరోపణ లేమిటని, లేక ఆయన తన పదవికి రాజీనామా చేశారా అని ఒకవేళ రాజీనామా చేస్తే అందుకుగల కారణాలేమిటని శ్రీ ఎస్. ఎమ్. బెన్జ్ ప్రశ్నించారు.

శ్రీ భగత్ లిఖితపూర్వకమైన సమాధానమిస్తూ ఈ ఇన్‌స్పెక్టర్‌ను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

1948-49 ప్రాంతాలలో ఈ ఇన్‌స్పెక్టర్, ముత్తేశ్వర్ ఎలక్ట్రిక్ వస్తువు కంపెనీకి చెందిన 11,282 రూపాయలను దుర్వినియోగం చేసినట్టు అరోపించబడిందని ఈ కేసు ప్రస్తుతం విచారణలో కలదని మంత్రి పేర్కొన్నారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, డిసెంబర్ 24—

ఓపెనింగ్	31 40
క్లోజింగ్	31.49

నెహ్రూపేర ఢిల్లీలో కొత్త యూనివర్శిటీ స్థాపన

రాజ్యసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24— పండిత జవహర్‌లాల్ నెహ్రూ పేర ఢిల్లీలో రెండవ యూనివర్శిటీ స్థాపనకు వీలుకలిగించే విధంగా రూపొందించబడిన బిల్లును కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

శ్రీ నెహ్రూ పేర ఏర్పరించే యూనివర్శిటీలో హ్యూమనిటీస్, ఇతర సాంకేతిక, వైజ్ఞానిక శాస్త్రాలు బోధిస్తారు.

ఢిల్లీ ప్రాంతంలో కాలేజీ విద్యార్థుల సంఖ్య హెచ్చుతున్న కారణంగా ఇక్కడ కొత్త యూనివర్శిటీని స్థాపించాలని ఢిల్లీ యూనివర్శిటీ అధికారులు, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌వారు లోగడ సిఫారసు చేశారు. ఢిల్లీ యూనివర్శిటీ, దాని అనుబంధ కళాశాలలో ప్రస్తుతమున్న విద్యార్థుల సంఖ్య 28 వేలు.

గోవా భవితవ్యం

ప్రధానికి మైసూరు ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24—మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యులందరు నేడు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి సందర్శించి, గోవా భవితవ్యం విషయంలో సహనాన్ని ప్రదర్శించే విధానాన్నే అనుసరించ వలసిందిగా కోరారు.

ఈ సమస్యపై మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప వ్యక్తంచేసిన అభిప్రాయాన్ని తాము పూర్తిగా బలపరుస్తున్నట్టు ఈలేఖలో వారు పేర్కొన్నారు.

గోవా భవిష్యత్తును గోవా ప్రజలు నిర్ణయించుకొనవలసిన సదిసంబంధాల వ్యవహారాన్నివాళ్లన్న కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వైఖరిని ఈలేఖ బలపరచింది.

అఖిల భారత సర్వీసులలో ఉద్యోగుల అర్హతలు

లోకసభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 25—అఖిల భారత సర్వీసులకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహించే పరీక్షలకు విద్యార్థుల యోగ్యత, ఆ కమిషన్ వారు పరీక్షలను హిందీలో నిర్వహించడంపై లోకసభలో నేడు పలువురు సభ్యులు విమర్శించారు.

1962-63 1963-64 పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివేదికలు పరిశీలన సందర్భంలో ఈ విమర్శలు జరిగినవి.

పాలకవర్గం వారు ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం లేదని, శ్రీ హెచ్. సి. మాథుర్ (కాంగ్రెస్) విమర్శించారు. ప్రభుత్వ శాఖలకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు ఏర్పడేటట్టు ప్రభుత్వం, పబ్లిక్ సర్వీస్ కమిషన్ తగు చర్యలు తీసికొనాలని ఆయన అన్నారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకు ఉద్యోగులను రిక్రూట్ చేసికొనే బాధ్యతలను, సర్వీస్ కమిషన్ పెట్టుకొనరాదని ఆయన చెప్పారు.

సైగాన్‌లో అత్యయికస్థితి: మరొక నెలరోజులు పొడిగింపు

సైగాన్, డిసెంబర్ 25— సైగాన్‌లోను, గియారిన్వ పట్టణంలోను అత్యయిక స్థితిని మరి ఒక నెల రోజులపాటు పొడిగించినట్టునే డిక్కడ అధికార పత్రికా ప్రకటించారు.

అత్యయిక స్థితిని పొడిగిస్తూ ప్రెసిడెంట్ పాన్‌ఖాటూ నిన్న రాత్రి ఒక డిక్రీ జారీ చేశారు. దక్షిణవియత్నాంలో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా భద్రతామండలి చేసిన సూచన ప్రకారం ప్రెసిడెంట్ పైఉత్తర్వు జారీ చేశారు.

అత్యయికస్థితిని నవంబర్ 27వ తేదీన ప్రకటించారు.

తుపాను బీభత్సం :

రామేశ్వరం దీవిలో మరణించిన వారికి లోకసభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24—

రామేశ్వరం దీవిలో నిన్న సంభవించిన పెను తుపానులో మరణించిన వారిపట్ల లోకసభ నేడు తన సంతాపాన్ని వ్యక్తం చేసింది.

కేంద్ర హోం మంత్రి శ్రీ నందా మాట్లాడుతూ, రామేశ్వరం ప్రజలకు సంభవించిన విశేష నష్టానికి ప్రభుత్వం గాఢ నిబద్ధాన్ని తెలుపుతున్న దన్నారు.

కనీసం 200 మంది అయినా మరణించి వుండగలరని ప్రభుత్వానికి సమాచారం చేరినట్టు తెలిపారు.

ఈ విషాదకరమైన వార్తను శ్రీ ఆనందన్ నంబియార్ (కమ్యూనిస్టు) సభలో తెలియజేసినప్పుడు శ్రీ నందా పై విధంగా ప్రకటించారు.

రామేశ్వరం తుపాను బాధితులకు ప్రధానిచే రు. 2 వేల విరాళం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24— రామేశ్వరం దీవిలో నిన్న తుపాను వెబ్బకు నిరాశ్రయులైన వారి సహాయార్థం ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, ప్రధాని నిధినుంచి రెండు వేల రూపాయల చెక్కును విరాళంగా మద్రాసు ముఖ్యమంత్రికి పంపారు.

తుపాను బీభత్సంవల్ల సంభవించిన విశేష నష్టంపట్ల శ్రీ శాస్త్రి తన విచారాన్ని వెలుపుతూ సందేశం పంపారు.

సింహళంలో తుపాను బీభత్సం

40 మంది దుర్మరణం: 400 మంది జాలర్ల జాడ తెలియలేదని వార్త

కొలంబో, డిసెంబర్ 24— సింహళం తూర్పు, ఉత్తర ప్రాంతాలలో గత మంగళవారం తెల్లవారుజామున సంభవించిన పెను తుపాను వల్ల అనేక మంది మరణించారని నివేదికలైన అస్తి నష్టం సంభవించినదని ఇక్కడకు సమాచారం చేరింది.

ఈ సంఘటనవల్ల పేలాది ప్రజలు నిరాశ్రయులైనారని, ఒక్క ఆస్తినష్టమే 7.5 కోట్ల వరకు వుండగలదని తెలియచున్నది.

సుమారు 40 మంది మరణించి వుంటారని మరి 400 మంది జాలర్ల జాడ తెలియడం లేదని అధికార వార్తలు తెలుపుతున్నవి.

జాడతెలియని జాలర్ల కోసం వెదకడం, వారిని అన్వేషిస్తున్నవి.

నదీజలాల పంపిణీ

శ్రీ కె. ఎల్. రావు ప్రకటనపై మైసూరు ముఖ్యమంత్రి వ్యాఖ్య

బెంగుళూరు, డిసెంబర్ 24—నదీ జలాల వివాద పరిష్కారానికి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం వాంఛనీయం కాదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చేసిన ప్రకటన పట్టం నిరర్థకంగా వున్నదని, ఆయన ప్రకటించడం శోచనీయమని మైసూరు హోమ్ వ్యవహారాల మంత్రి శ్రీ చెన్న బసప్ప నేడిక్కడ వ్యాఖ్యానించారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్రాల మధ్య నీళ్ళపంపిణీ జలాల వివాదాన్ని అయినా ట్రిబ్యునల్‌కు నివేదించే అవకాశం లేదనడానికి కేంద్రమంత్రికి అధికారం లేదన్నారు.

ఈ వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించాలని కోరుతూ మైసూరు ప్రభుత్వం 1962 జనవరి 27వ తేదీనే కేంద్రానికి సరళాన్ను చేసినట్టు చెప్పి బసప్ప పేర్కొన్నారు

కృష్ణా, గోదావరిలోయకు వ్యూహాత్మక జాతీయకను రూపొందించడానికి రివర్‌బోర్డును ఏర్పాటుచేసే అవకాశం లేదని కేంద్ర మంత్రి చేసిన ప్రకటనవల్ల కూడా ఆయన అత్యంతరం తెలిపారు.

కేరళలో వామ పక్షాలతో ఫ్రంట్ నిర్మాణం

రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నిర్ణయం

పాట్నా, డిసెంబర్ 25— ఇండియా రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ కేంద్ర సంఘం సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

కేరళలో వచ్చే ఏప్రిలవరిలో జరగనున్న ఎన్నికలలో పోటీ చేయడానికి వామ పక్షాల ఫ్రంట్‌ను ఏర్పాటు చేయాలని ఈ సమావేశం నిశ్చయించింది.

ఈ నిర్ణయం ప్రకారం కమ్యూనిస్టు పార్టీలో రెండు వర్గాలు, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, కేరళ కర్షక సంఘం సంయుక్త సోషలిస్టు పార్టీలతో కూడిన వామ పక్షాల యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరగగలవని పార్టీ వర్గాలనివి దీనాయి.

నాల్గవ ప్రణాళికలో చిన్నకార్ల ఉత్పత్తి

అవకాశాల పరిశీలనకు మంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్

కర్నూలు జిల్లాలో ఆహార ధాన్యాల నిల్వలు

సేకరణకోసం అధికారులకు సొమ్ము కేటాయించినట్టు శ్రీ బలరామరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కర్నూలు, డిసెంబర్ 25—

అత్యవసర పరిస్థితులలో జిల్లాలో వినియోగించడానికై పది వేల టన్నుల వంతున బియ్యం, జొన్నలు, ముఖ్యంగా చోళ్ళు నిల్వ చేయడానికి రాష్ట్రప్రభుత్వం అధికారులకు అవసరమైన సొమ్మును కేటాయించిందని ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామ రెడ్డి శాసనసభ్యుడు శ్రీ టి. కె. ఆర్. శర్మకు తెలియజేశారు.

ఈ నిల్వలు జిల్లాలోని పట్టణ ప్రాంతాలకు ఉజ్జాయింపుగా నాలుగు మాసాలవరకు సరిపోతాయి. కర్నూలుజిల్లాలో ప్రస్తుతం వంటల పరిస్థితిని గురించి శ్రీ టి. కె. ఆర్. శర్మ మంత్రికి వివరించారు. అవరాల ధరలు పిపీలీతంగా వున్నాయని, కనగలు మద్రాస్ కొలమాన ప్రకారం నాలుగు రూపాయలకు విక్రయిస్తున్నారని ఆయన మంత్రికి తెలియజేశారు.

హోటల్ ప్రొప్రైటర్స్ సంఘం కూడా అధిక ధరలను గురించి మంత్రికి వివరించారు. తమకు ప్రత్యేక కోటాలను కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.

భూమిశిస్తు బకాయిలు, ఇతర బకాయిలు కొంతకాలం పోయిన తరువాత ఆహారధాన్యాల రూపంలో వసూలు చేయడానికి రెవిన్యూ అధికారులందరికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని శ్రీ బలరామరెడ్డి పేర్కొన్నారు. ధాన్యం కొన్నల రూపంలో వాటిని వసూలు చేస్తారు.

ఆహారధాన్యాల ధరలు, ప్రభుత్వం నిర్ణయించిన వాటి ప్రకారమే వుంటాయన్నారు. కర్నూలు జిల్లాకు నాలుగు నెలలకు సరిపడినంత సరుకును ప్రొక్యూర్‌చేసి కీలక ప్రాంతాలలో నిల్వచేయవలసిందిగా అధికారులను రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది.

నిల్వలు లేకమూలంగా అవరాలధరలు విపరీతంగా వున్నాయని శ్రీ బలరామరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

అవరాలు దిగుమతి అయిన తర్వాత పరిస్థితి మెరుగుపడగలదన్నారు. పంజాబ్ నుంచి రెండువేల టన్నుల అవరాలు దిగుమతి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్టు శ్రీ బలరామరెడ్డి తెలిపారు. రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు అవరాల నిల్వలు కొనుగోలు చేయడానికి అప్పుడే పంజాబ్‌లో వున్నారని ఆయన చెప్పారు.

నిల్వలు వచ్చిన తర్వాత వాటిని సక్రమ పద్ధతులలో పంపిణీ చేయిస్తామని అన్నారు. కర్నూలు పట్టణంలో పరిస్థితిని ఎదుర్కొనడానికై, వ్యాపారుల వద్దనుంచి బియ్యంస్టాలు తీసుకొని వాటిని న్యాయంగా సహేతుకమయిన ధరలకు విక్రయించడానికై సహకార సంఘాలకు కేటాయించవలసిందిగా మంత్రి జిల్లా వన్నయి అధికారులను ఆదేశించారు.

మంత్రి శ్రీ బలరామరెడ్డి గత 23 వ తేదీ రాత్రి ఇక్కడకు వచ్చారు. తుంగభద్రలోని ప్రభుత్వ విత్తనాల కేంద్రాన్ని చూచారు. మేలిరకం విత్తనాల ఉత్పత్తికోసం ఎనిమిది వందల ఎకరాలు సాగుచేశారు. ఈ కేంద్రానికి మరి 450 ఎకరాలను చేరుస్తారు. సాయంత్రం మంత్రి తుంగభద్ర ఇండస్ట్రీని చూశారు.

రామరాజ భూషణుని కవితా వైదగ్ధ్యం

ఆంధ్ర సారస్వత పరిషత్తు గోష్ఠిలో శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రి ప్రశంస

హైదరాబాద్, డిసెంబర్ 25. ఆంధ్రసారస్వత పరిషత్తుభవనంలో ఇటీవల పరిషత్‌వజన శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రి రామరాజ భూషణ మహాకవిని గురించిచెందు ఉపన్యాసా లిచ్చారు.

మొదటి రోజు శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి అధ్యక్షత వహించి తమ తొలిపలుకులలో వ్యగ్యం, ధ్వనిని గురించి సంగ్రహంగా తెలిపి రామరాజభూషణుని రచనలలోని వ్యంగ్యరీతులను ఉదహరించారు. ఉపన్యాసకుడు శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రి "వసుచరిత్ర కావుని రచనలోని వ్యంగ్య వైభవం" అనే విషయంపై ప్రసంగించారు. వసుచరిత్ర, శబ్దార్థ రసగత ధ్వనులచే దీపించే మహా కావ్యమని అనేక పద్యాలను ఉదాహరిస్తూ సమన్వయించి అతని వ్యంగ్య వైభవాలను నిరూపించారు.

రెండవ రోజు సభకు డాక్టర్ బి రామరాజు అధ్యక్షత వహించారు. ఉపన్యాసకుడు శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి "రామరాజ భూషణుని సంగీత కళా రహస్య నిరూపణం"అనే శీర్షికపై ఉపన్యసించారు. రామరాజ భూషణుడు తామగా చెప్పుకొన్న "సంగీత కళా రహస్యవిది"అన్న బిరుదం ఆయనకు ఏవిధంగా తగిలిఉన్నదో, "వసుచరిత్ర"లో ఏ యే పట్టల సంగీత కళా రహస్యాలను ఉల్లేఖించారో, సాహిత్యానికితోడుగా రాకుండా సంగీత శాస్త్ర విషయాలు ఎలా ప్రస్తావించబడినవో శ్రీ శాస్త్రి వివరించారు. ఆంధ్రదేశంలోని సుప్రసిద్ధగాయక సార్వభౌములు "వసుచరిత్ర" పద్యాలను ఎలా వీణలో పలికించారో, అందుకు ఆ పద్యాలకు స్వరప్రస్తారాలు ఎలా చేసుకొన్నారో వివరించారు.

ఈ రెండు రోజులు నగరంలో ప్రసిద్ధ పండితులు, కవులు, విమర్శకులు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేశారు. ఆంధ్రసారస్వత పరిషత్ ఉపన్యాసకులను ఉచితరీతిని సత్కరించింది.

వచ్చే ఎన్నికలలో విజయసాధనకు సమైక్య కృషి

జరపాలని తమ సన్మాన సభలో శ్రీ కాసు వెంగళరెడ్డి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సరావుపేట, డిసెంబర్ 25 — "గుంటూరు జిల్లా రాజకీయాలలో శ్రీ కాసు వెంగళరెడ్డి పాత్ర ప్రధాన మైనది. వారి ప్రతిభా సామర్థ్యాల వల్లనే జిల్లాలో కాంగ్రెస్ సంస్థ బలపడింది. జిల్లాపరిషత్ అధ్యక్షులుగా వారు జిల్లా అభివృద్ధికి కృషిచేశారు. వారి కృషి వల్లనే జిల్లాలో 25 సమితులుకూగాను, 24 సమితులలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. వారి కార్యదక్షత, మేధాసంపత్తి అవిశ్రాంతకృషి ఫలితంగా ఈనాడు గుంటూరు జిల్లాలో కాంగ్రెసు బలమైన శక్తిగా రూపొంది ప్రతిపక్షాలకు స్థానం లేకుండా పోయింది." అని మొన్న నర్సరావుపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు ఇక్కడ జరిగిన ఒక సన్మాన సభలో వక్తలు శ్రీ వెంగళరెడ్డి సేవలను ప్రస్తుతించారు.

గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా పదవులు నిర్వహించిన శ్రీ కె.వెంగళరెడ్డి, షేక్ గాలిబ్ సాహెబ్, బదిలీ అయి వెడుతున్న పరిషత్ కార్యదర్శి శ్రీ బి. లక్ష్మీనారాయణ గార్లకు వీడ్కోలు, వారి స్థానంలో పదవుల నలంకరించిన శ్రీ మేదూరి నాగేశ్వరరావు, శ్రీ నలబోతు హనుమంతరావు, నూతనంగా వచ్చిన కార్యదర్శి శ్రీ రామదాసుగార్లకు సన్మానం చేయడానికి నర్సరావుపేట పంచాయతీ సమితి వారు మొన్న ఈ సభను ఏర్పాటు చేశారు.

సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ నారపరెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా శ్రీ వెంగళరెడ్డి చాలా కృషిజేసి జిల్లాను అభివృద్ధికి తెచ్చారని,వారి నాయకత్వాన ప్రస్తుతం పదవుల నలంకరించిన వారు సమష్టి నాయకత్వంగా రూపొంది వ్యవహరించి జిల్లా అభివృద్ధికి కృషి చేయడం ద్వారా ప్రజల అభిమానాన్ని సంపాదించి సంస్థను బలపరచాలని అన్నారు.

కాసనసభ్యులు శ్రీ చావలమడుగు రామయ్య చౌదరి, కాంగ్రెసు నాయకులు శ్రీ మహమ్మద్ మెహిద్దీన్, శ్రీ నంద్యాల కోటిరెడ్డి, శ్రీ వెంగళరెడ్డి గారి కార్యదక్షతను, సేవాదిరతిని, ప్రజా సమస్యలపట్ల వారి అనాసక్తిని వివరించారు.

సన్మానానికి కృతజ్ఞతను తెలుపుతూ శ్రీ వెంగళరెడ్డి ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ఓర్పుతో వారికి తోడ్పడాలని, మధ్యతరగతి రైతు ప్రతిఫలం ఆశించకుండాఉన్నాడు కాంగ్రెస్‌ను బలపర్చుతున్నాడని. వారి సమస్యలను అర్థంచేసుకోవాలనీ. ప్రజాసమస్యల పరిష్కారం కొరకు కృషి చేయడం ద్వారా వారి అభిమానాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు సంపాదించి వచ్చే ఎన్నికలలో జిల్లాలో కాంగ్రెసుకు విజయంచేకూర్చడానికి కృషి చేయాలని ఉద్బోధించారు.

శ్రీ మేదూరి నాగేశ్వరరావు, షేక్ గాలిబ్ సాహెబ్, శ్రీ బి. లక్ష్మీనారాయణ రామదాసుగార్లు తమ కృతజ్ఞతను వెల్లడించారు

ఉపాధ్యాయులకు చతుర్థ ప్రణాళికలో రు. 10 కోట్లు

పెచ్చించాలని చోడవరం సభలో శ్రీ కూర్మాచార్యులు విజ్ఞప్తి

శ్రీకూర్మం, డిసెంబర్ 25— ఆనవ మండల పర్యులు శ్రీ ఎస్. టి. వి. వి. కూర్మాచార్యులు తన నియోజకవర్గమైన చోడవరంలో ఇటీవల పర్యటించారు. విశాఖ జిల్లా టీచర్స్ గిల్డు కార్యదర్శి శ్రీ జి. వి. రమణయ్యతో కలిసి చోడవరంతాలూకా గిల్డ్ సమావేశంలో పాల్గొన్నారు. సభకు హయ్యర్ సెకండరీ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీ యజ్ఞేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ శ్రీ కూర్మాచార్యులు చేసిన, చేస్తున్నకృషిని ప్రస్తుతించారు సభలో శ్రీ సాంబమూర్తి ప్రభృతులు ప్రసంగించారు. చౌకుబాడ హెడ్మాస్టర్ శ్రీ శేషస్వామి పరిచయ, ధన్యవాదాలతో సభ ముగిసింది.

తరువాత ప్రాథమిక పాఠశాలలో శ్రీ ఎ. నీలకంఠం అధ్యక్షతను తాలూకా ప్రాథమికోపాధ్యాయుల సభ జరిగింది. శ్రీ కూర్మాచార్యులు నేటి ప్రాథమికోపాధ్యాయుల స్థితిని సమీక్షిస్తూ నాల్గవ ప్రణాళికలో

ఉపాధ్యాయుల సమస్యలు

జమలాపురంలో చర్చ

జమలాపురం, డిసెంబర్ 25 — రేమిడిచెర్ల కేంద్ర పాఠశాల ఉపాధ్యాయ యూనిట్ ఆధ్వర్యాన ఇటీవల ఎర్రుపాలెం ప్రాంతీయ ఉపాధ్యాయ సమావేశానికి సమితి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ జి. వెంకిట నర్సయ్య ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ ఆంజనేయశాస్త్రి ఉపాధ్యాయుల సమస్యలను తెలిపారు. శ్రీ వి. రామమూర్తి ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు.

శ్రీయుతులు బి. జగన్నాథరావు, ఎర్రకలరెడ్డి, గురుమూర్తి, డి. వి. ఎస్. కె. వర్మ నాథరావు, పి. భద్రయ్య, రామప్రబ్రహ్మం, కిషన్‌రావు ఉపాధ్యాయుల కర్తవ్య నిర్వహణను గురించి ఉపన్యసించారు. జమలాపురపు గోపాల్‌కిషన్‌రావు కృతజ్ఞతాభివందనంతో సమావేశం ముగించబడింది.

ఉపాధ్యాయుల ఆర్థికస్థాయిని పెంపొందించడానికి ప్రభుత్వం కనీసం పదికోట్ల రూపాయలైనా కేటాయించాలన్నారు. తాలూకా ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ సింహాద్రప్పుడు వందన సమర్పణతో సభ ముగిసింది.

గ్రంథాలయ పన్ను సక్రమ వసూలు

జరగనిచో ఉద్యమం కుంటుపడగలదని రేమిడిచర్లలో వివరణ

రేమిడిచర్ల, డిసెంబర్ 25— రేమిడిచర్ల ప్రాంతం గ్రంథాలయ కార్యకర్తల, అభిమానుల సమావేశం ఇటీవల స్థానిక సిద్ధమల్లేశ్వర ఆంధ్రభాషా నిలయంలో శ్రీ చన్నం రాజా రామభద్రవర్మ అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శి శ్రీ కె. నాగేశ్వరరావు ప్రతి గ్రామంలో గ్రంథాలయం నెలకొల్పవలసిన అవశ్యకతను వివరించారు. స్థానిక సంస్థలన్నీ సహకరించి గ్రంథాలయ పన్నును సక్రమంగా వసూలు చేయకుంటే గ్రంథాలయ ఉద్యమని స్తరణకు ప్రభుత్వంగానిస్తున్న కృషి వమ్ముకాగలదని హెచ్చరిస్తూ త్వరలోనే జిల్లా గ్రంథాలయాల సెమినార్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు.

తదుపరి శ్రీయుతులు చింతా వెంకట సుబ్బారావు, ఎ. శ్రీనివాసులు మాట్లాడిన పిదప లైబ్రేరియన్ శ్రీ జానకి రామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

కాళహస్తి వరదరాజస్వామి ఆలయం

అభివృద్ధికి దేవాదాయ మంత్రి శ్రీ ఆలపాటి సుముఖత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, డిసెంబర్ 25. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఇటీవల కాళహస్తికి వచ్చారు. శ్రీ వరదరాజస్వామి ఆలయ సంఘం సభ్యులు శ్రీ వి. ఎస్. సుందరరాజ అయ్యంగార్ మంత్రికి ఒక విజ్ఞప్తి చేస్తూ, దేవాలయానికి ఆర్థిక వనరులులేవని, కాబట్టి మరమ్మతులుకూడా చేయవలసి వున్నదని, కనుక, తిరుమల-తిరుపతి దేవస్థానం నిధులనుంచి కొంత ఆర్థిక సహాయం ఇప్పించవలెనని కోరారు.

విజ్ఞప్తికి మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సమాధానమిస్తూ, ఆలయం మరమ్మతులకు ఎస్టిమేట్లు తయారుచేసి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకుకూడా నిర్దిష్ట పథకాలు సిద్ధం చేసి తమకు ఇవ్వవున్నారు. అ పై సహాయం విషయం పరిశీలించగల మన్నారు.

వ్యవసాయ అభివృద్ధి పథకాలకు ప్రాధాన్యం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సరావుపేట, డిసెంబర్ 25— గుంటూరు జిల్లా నర్సరావుపేట పంచాయతీ సమితిలో ఈసంవత్సరం విస్తృత ఎడువుల పథకం క్రింద నాలుగు లక్షల 50 వేల రూపాయలు వ్యయపరుస్తారు. ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి ఈ విషయం వెల్లడించారు.

1964-65 సంవత్సరానికి 16 1/2 లక్షల రూపాయలు, 1965-66 సంవత్సరానికి రు 12 లక్షలరూపాయలనుఆ భివృద్ధి కార్యక్రమాలకు అమోదించవలసిందిగా కోరుతూ ప్రభేశ పెట్టిన బడ్జెట్‌ను పరిశీలించి ఆమోదించారు. 1965-66 సంవత్సరం అంచనా బడ్జెట్‌లో వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వబడింది.

